


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 131 | ఆదివారం 11 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 131 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 11 SUNDAY January 2026 PAGES : 8 Rs :2-00


# ఎవరెన్ని కుట్రలు చేసినా అమరావతి అన్ స్టాపబుల్



విజయవాడ: ప్రపంచ ప్రఖ్యాత వర్సిటీలను అమరావతికి తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరావతిని ఎవరూ కదపలేరని, నీరు ఉన్న చోటే నాగరికత అభివృద్ధి చెందిందని, అది తెలియని వారు రాజకీయాల్లో ఉండటం బాధాకరమని అన్నారు. సిద్ధార్థ అకాడమీ విద్యా సంస్థల స్వర్ణోత్సవాల్లో ముఖ్య అతిథిగా చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకుని గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్న సిద్ధార్థ అకాడమీ విద్యా సంస్థలకు మనస్పూర్తిగా అభినందనలు తెలపుతున్నాను. సిద్ధార్థ అకాడమీ సిల్వర్ , గోల్డెన్ జూబ్లీ వేడుకలు రెండిటికీ హాజరవడం సంతోషంగా ఉంది. క్రమశిక్షణ, విలువలకు ప్రాధాన్యత ఇచ్చి లక్షలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. విజయవాడను విద్యలవాడ చేయడంతో సిద్ధార్థ అకాడమీ ముఖ్య భూమిక పోషించింది. విజయవాడ పేరు చెప్పగానే చదువుల సరస్వతి కొలువైన ప్రాంతం అనిపిస్తుంది. దేశంలో ఎక్కడెక్కడ నుంచో చదువుకోవడానికి విజయవాడ వస్తుంటారు. ఐఐటీ, జేఈఈ, నీట్, లాసెట్ సహా ఏ జాతీయ స్థాయి పరీక్షల్లో ర్యాంక్ రావాలన్నా విజయవాడలో చదవాల్సిందేనని సీఎం చంద్రబాబు అన్నారు.

**అగ్రిటెక్ కళాశాల ఏర్పాటుకు సహకరిస్తాం**


ఒక విద్యా సంస్థ 50 ఏళ్ల ప్రస్థానం అంటే చిన్న విషయం కాదు. సిద్దార్థ అకాడమీ సంస్థలు అగ్రిటెక్ కళాశాలను ఏర్పాటుచేస్తే ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. పేద, మధ్య తరగతి వాళ్లకు విద్యను అందించాలనే సంకల్పంతో 1975లో నాటి విజయవాడ ప్రముఖులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, వైవీ రావు, సుబ్బారావు చేతుల మీదుగా బీజం పడింది. సుమారు 28 వేల మంది విద్యార్థులు, 4 వేల మంది టీచింగ్-నాన్ టీచింగ్ సిబ్బంది ఈ విద్యాసంస్థల్లో పనిచేస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రస్థానంలో ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్, లా, బీఎడ్, ఫార్మసీ, డెంటల్, హెూటల్ మేనేజ్‌మెంట్ లో వేల మంది విద్యార్థులు ఇక్కడ నుంచి వెళ్లారు.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సూచన మేరకు సిద్ధార్థ వైద్య కళాశాలను ప్రభుత్వానికి అప్పగించారు. ఆ తర్వాత దేశంలోనే తొలి మెడికల్ యూనివర్సిటీని ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు.

విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. నేను ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి కిలోమీటర్లకు ఒక ఎలిమెంటరీ స్కూల్ , మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ స్కూలు, ఐదు కిలోమీటర్లకు హైస్కూల్, ప్రతి మండలంలో జూనియర్ కాలేజీ, ప్రతి రెవెన్యూ డివిజన్ లో ఇంజనీరింగ్ కాలేజీ ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఏడాదికి రెండుసార్లు మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విభజన చట్టం ద్వారా వచ్చిన ప్రతిష్టాత్మక కేంద్ర విద్యా సంస్థలను రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశాం. ఐఐటీ తిరుపతి, ××వీ-విశాఖపట్నం, ××ూజు= -తిరుపతి, సెంట్రల్ యూనివర్సిటీ -అనంతపురం, ×××ుణవీ -కర్నూలు, చీ×ు-తాడేపల్లిగూడెం, ూ××మీ - మంగళగిరి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ-విశాఖపట్నం, ×అుఋుఅ ×అర్ఱ్‌బ్వ శీట ఖీశీతీవఅస్త్రఅ ుత్ఝుఎవ-కాకినాడ, గిరిజనుల విశ్వవిద్యాలయం-విజయనగరం జిల్లా, చీఫ్అశీఋుశ్రీ ×అర్ఱ్‌బ్వ శీట ణవంఅస్త్రఅ- అమరావతిలో ఏర్పాటు చేశాం. ప్రపంచ ప్రసిద్ధ యూనివర్సిటీలను అమరావతి తీసుకొస్తామని సీఎం తెలిపారు.

**అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి**

విశాఖకు గూగుల్ వస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ వచ్చింది. టిసిఎస్ సహా అనేక ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయి. రాయల సీమలో స్పేస్ సిటీ, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లు డ్రోన్ హబ్ గా మారబోతోంది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల చెంతకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. ప్రభుత్వ సమాచారం మొత్తంలో ఆన్ లైన్ లో అందుబాటులో పెడుతున్నాం. ఆరోగ్య రంగాన్ని ఏఐతో అనుసంధానించి చేసి అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు ఇంటి వద్దనే అందించే ఆలోచన చేస్తున్నాం. ఇప్పటికే టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ సంజీవని కేంద్రాలనే మంచి ప్రాజెక్టును తీసుకొచ్చాం. తిరుమలలో ఎన్టీఆర్ ప్రారంభించిన అన్నదాన కార్యక్రమం నేటికీ విజయవంతంగా కొనసాగుతోంది. స్విమ్స్ లో ప్రాణదానం కార్యక్రమాన్ని ప్రారంభించాను. టీటీడీలో శ్రీవారి సేవకులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తే నేడు సేవ చేసేందుకు లక్షలాదిమంది స్వచ్ఛందంగా వస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి దేవాలయాలను నిర్మిస్తాం. ప్రపంచంలో హిందువులు ఉన్న చోట్ల కూడా ఏర్పాటు చేస్తాం. ప్రధాని మోదీ సమర్ధ పాలనలో 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది. అదే సమయానికి ఏపీ దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## అక్రమంగా సరిహద్దు దాటేందుకు యత్నించిన చైనా మహిళ అరెస్ట్




న్యూఢిల్లీ :భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిoచేందుకు ప్రయత్నించిన ఓ చైనా మహిళను సశస్త్ర సీమా బల్ సిబ్బంది పట్టుకున్నారు. సరైన వీసా, పాస్‌పోర్టు వంటి ప్రయాణ పత్రాలు లేకుండానే ఇండో--నేపాల్ సరిహద్దు దాటేందుకు ఆమె ప్రయత్నించడంతో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాలో చోటుచే సుకుంది.శుక్రవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో భారత్--నేపాల్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నౌటన్వా ప్రాంతంలోని బైరియా బజార్ వద్ద కాలిబాట మార్గంలో ఒక మహిళ భారత్‌లోకి వస్తున్నట్లు ఎస్ఎస్‌బీ సిబ్బంది గమనించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆమెను ఆపి పరిశీలించగా, ఆమె వద్ద ఎలాంటి వీసా లేదా పాస్‌పోర్టు పత్రాలు లేవని తేలింది. దీంతో వెంటనే ఆమెను అదుపులోకి తీసుకున్న సిబ్బంది, స్థానిక పోలీసులకు అప్పగించారు.పోలీసులు ఆమెను విచారించి కేసు నమోదు చేశారు. ఆమె వద్ద లభించిన ఒక చిన్న చీటి ఆధారంగా, సదరు మహిళ చైనాకు చెందిన హుజియా జీగా గుర్తించినట్లు నౌటన్వా పోలీసులు తెలిపారు. అయితే ఆమె చైనాలోని ఏ ప్రాంతానికి చెందినదన్న విషయం ఇంకా స్పష్టతకు రాలేదని, అలాగే భారత్‌లోకి రావడానికి గల అసలు ఉద్దేశం ఏమిటన్న దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను మరింత కఠినతరం చేసినట్లు సమాచార

## ఒడిశాలో కూలిపోయిన చార్టర్డ్ విమానం



హైదరాబాద్: ఒడిశాలో చార్టర్డ్ విమానం కూలిపోయింది. రూర్కేలా నుంచి భువనేశ్వర్‌కు ప్రయాణిస్తున్న తొమ్మిది సీట్ల విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికి ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటన జరిగిన సమయంలో విమానంలో పైలట్‌తో సహా మొత్తం ఏడుగురు వ్యక్తులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులకూ గాయాలు కాగా, వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.సుందర్‌గఢ్ జిల్లాలోని కన్సార్ ప్రాంతంలో ఈ చార్టర్డ్ విమానం కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా నిర్ధారణ కాలేదు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం.. స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్: మహిళా ఐఏఎస్ అధికారుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా మీడియాలో వచ్చిన కథనాలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఓ మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని అన్నారు. కుటుంబాలను ఇబ్బంది పెట్టేలా మీడియా కథనాలు రాయడం సరికాదని హితవు పలికారు.నల్గొండ జిల్లాలోనే కాదని, చాలా జిల్లాల్లో కలెక్టర్ల బదిలీలు జరిగాయని ఆయన అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలియకుండానే ఈ ప్రక్రియ జరుగుతుందని వ్యాఖ్యానించారు. అధికారుల మీద అభాండాలు వేయడం సరికాదని అన్నారు. రేటింగ్‌లు, వ్యూస్ కోసం కాకుండా, వాస్తవాలు రాయాలని సూచించారు.ఛానళ్ల మధ్య రేటింగ్ పోటీ కోసం అధికారులను, ముఖ్యంగా మహిళా అధికారులను ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. కేవలం మంత్రుల పైనే కాదని, ముఖ్యమంత్రిపై కూడా దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా.. నాకు నోబెల్ రావాలి: డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్:భారత్-పాకిస్థాన్ మధ్య 2025లో తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతలను తానే అడ్డుకున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. వైట్‌హౌస్‌లో చమురు సంస్థల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జోక్యం లేకపోతే ఇరు దేశాల మధ్య అణుయుద్ధం జరిగేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ప్రధాని స్వయంగా తన వద్దకు వచ్చి.. ట్రంప్ చొరవ వల్ల కనీసం కోటి మంది ప్రాణాలు దక్కాయని బహిరంగ ప్రకటన చేశారని ఆయన గుర్తుచేశారు.తన హయాంలో ఇప్పటివరకు ఎనిమిది పెద్ద యుద్ధాలను పరిష్కరించానని ట్రంప్ చెప్పుకొచ్చారు. "చరిత్రలో నాకంటే ఎక్కువగా నోబెల్ శాంతి బహుమతికి అర్హులు ఎవరూ లేరు. 30 ఏళ్లుగా నలుగుతున్న సమస్యలను కూడా నేను పరిష్కరించాను. భారత్-పాక్ మధ్య అప్పటికే ఎనిమిది యుద్ధ విమానాలు కూలిపోయాయి, పరిస్థితి అదుపు తప్పుతున్న వేళ నేను రంగంలోకి దిగి యుద్ధం రాకుండా ఆపాను" అని వివరించారు. శాంతి బహుమతుల కంటే ప్రాణాలు కాపాడటమే తనకు ముఖ్యమని, తాను కోట్ల మందిని కాపాడానని పేర్కొన్నారు.అయితే ట్రంప్ వ్యాఖ్యలను భారత్ మొదటి నుంచీ ఖండిస్తూనే ఉంది. 2025 ఏప్రిల్‌లో పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంతో భారత్ మే 7న 'ఆపరేషన్ సిందూర్ణ చేపట్టింది. పాక్ భూభాగంలోని తొమ్మిది ఉగ్రవాద మౌలిక సదుపాయాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. ఈ క్రమంలో భారత సైనిక సత్తాకు భయపడి మే 10న పాక్ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ (డీజీఎంవో) స్వయంగా భారత అధికారులను సంప్రదించి కాల్పుల విరమణ కోరారని భారత్ చెబుతోంది. ఇందులో మూడో పక్షం జోక్యం ఏమీ లేదని భారత విదేశీ వ్యవహారాల శాఖ స్పష్టం చేస్తోంది.

## 217 మంది మృతి..? కారణం అదే ??

హైదరాబాద్: ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు రోజురోజుకు మరింత తీవ్రరూపం దాలుస్తున్నాయి. ప్రజల ఆగ్రహం భద్రతా దళాలపైకి మళ్లడంతో, హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, టెహ్రాన్‌లోని పరిస్థితులు అత్యంత భయానకంగా మారినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.టైమ్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఓ ఇరాన్ వైద్యుడు సంచలన విషయాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఒక్క టెహ్రాన్ నగరంలోనే ఇప్పటివరకు 217 మంది ప్రాణాలు కోల్పోయారని వాపోయారు. దేశవ్యాప్తంగా ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండే అవకాశముందని అంచనా వేశారు. మృతుల్లో అధికశాతం యువకులే ఉండటం ఆందోళన కలిగించే విషయమని స్పష్టం చేశారు.కాగా ఉత్తర టెహ్రాన్‌లోని ఒక పోలీస్ స్టేషన్ సమీపంలో నిరసనకారులపై భద్రతా దళాలు మెషిన్ గన్‌లతో కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ కాల్పుల్లో కనీసం 30 మంది ఆందోళనకారులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనల్లో అనేకమంది తీవ్రంగా గాయపడగా.. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని తెలుస్తోంది.అంతే కాకుండా నిరసనలు,



మరణాల వివరాలు బయట ప్రపంచానికి తెలియకుండా ఉండేందుకు ప్రభుత్వం ఇంటర్నెట్, ఫోన్ కనెక్షన్లను పూర్తిగా నిలిపివేసిందని సదరు వైద్యుడు వెల్లడించారు. దీనివల్ల అసలు పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో ప్రపంచానికి పూర్తిగా తెలియడం లేదని పేర్కొన్నారు. స్థానిక నివేదికల ప్రకారం మరణాల సంఖ్య ఎక్కువగా ఉండగా.. అంతర్జాతీయ మీడియా మాత్రం ఇప్పటివరకు 65 మంది మృతి చెందినట్లు మాత్రమే చెబుతుందన్నారు.ఈ ఉద్రిక్త పరిస్థితులపై ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ తీవ్రంగా స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించి.. "ట్రంప్ చేతులు ఇరాన్ ప్రజల రక్తంతో తడిచాయి" అంటూ మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడిని సంతోషపరచడానికి ఇరాన్ ప్రజలు తమ సొంత వీధులను నాశనం చేసుకుంటున్నారని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.ఇదిలా ఉండగా ప్రవాసంలో ఉన్న ఇరాన్ యువరాజు రెజా పహ్లవి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఉద్దేశించి కీలక విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ దాడుల్లో అనేకమంది నిరసనకారులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. ఈ పరిస్థితుల్లో అమెరికా జోక్యం చేసుకుని ప్రజలకు మద్దతు ఇవ్వాలని కోరారు. నిరసనకారుల స్వరాన్ని అంతర్జాతీయ వేదికలపై వినిపించాలని కూడా ఆయన అభ్యర్థించారు.ఇరాన్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలపై అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పౌరులపై భద్రతా దళాల కాల్పులను ఖండిస్తున్నాయి. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే, ఇరాన్‌పై మరిన్ని ఆంక్షలు విధించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ఇరాన్‌లో పరిస్థితి అత్యంత ఉద్రిక్తంగా ఉంది. ప్రభుత్వ దమనకాండ, సమాచార ఆంక్షలు, అంతర్జాతీయ రాజకీయ ఒత్తిళ్ల మధ్య దేశం ఒక తీవ్రమైన సంక్షభం వైపు దూసుకెళ్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రైతులు మండల స్థాయి అధికారులు సేవలు వినియోగించుకోవాలి

- రైతులు వ - సేవ ద్వారా 1 బి పొందవచ్చును
- జె సి,ఆర్డీఓలు, తహశీల్దార్లు జిల్లా లో భూ సమస్యల పై బాగా పని చేస్తున్నారు
- భూ సమస్యల పరిష్కరం మండలస్థాయి లోనే పరిష్కరం జరుగుతుంది
- జిల్లా లో నిషేధిత భూ సమస్యలు వేగంగా పరిష్కరం జరుగుతుంది
- మండల స్థాయిలో వంద సేవలకు పరిష్కరం జరుగుతుంది
- ప్రజలు అధికారులకు సహకరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 10 :
మీ భూమి - మీ హక్కు మంచి కార్యక్రమం రెవిన్యూ శాఖ ద్వారా రైతులకు నిర్వహించడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పర్చూరు నియోజకవర్గం,పర్చూరు మండలం, అన్నంబొట్లమ వారి పాలెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు (మీ భూమి - మీ హక్కు) భుహక్కు పత్రం పట్టా దారు పాస్ బుక్స్ రైతులకు పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ భూమి - మీ హక్కు మంచి కార్యక్రమం రెవిన్యూ శాఖ ద్వారా రైతులకు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.భూ సమస్యల పరిష్కరంతో జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కరంపై జెసి,ఆర్డీఓలు,తహశీల్దార్లు బాగా పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రెస్ నందు మంచి నాణ్యత కలిగి తప్పులు లేనిపట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం గురించి ఇప్పుడు మీకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ పట్టాదారు పాస్ పుస్తకం రెండు రకాల అంశాలకు సంబంధించిది ఒకటి కరెన్సీ నోటు నోటును ఆర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రించడం జరుగుతుంది, విదేశాలకు వెళ్లంటే పాస్ పోర్ట్ అవసరం అది కూడా కేంద్ర ప్రభుత్వం ముద్రిస్తుందని, అదే విధంగా పట్టాదారు పాస్ పుస్తకం కూడా ప్రభుత్వము నిర్వహించే ప్రభుత్వ ప్రెస్ మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రింటింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టాదారు పాస్ బుక్ పై న రాజ ముద్ర ఉంటుంది,బుక్ లోపల సువర్ణ అక్షరాలతో రైతు భూమికి సంబంధించి పూర్తి వివరాలు ఉంటాయి.బుక్ వెనకాల భారత దేశం గొప్పదని ఉంటుంది అంటే రైతులకు ఇచ్చే ఈ పాస్ పుస్తకం చాలా ముఖ్యమైందని తెలిపారు. కొన్ని పుస్తకాల్లో కొన్ని తప్పులు వచ్చాయని వాటిని కూడా మళ్లీ ప్రభుత్వానికి పంపించి సారిచేసిన తర్వాత వచ్చే నెల 9న రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు గత సంవత్సరము నుంచి చెబుతున్నారు రైతుల భూ సమస్యలను పరిష్కరం చేయాలని, రెవెన్యూ సమస్యలకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మధ్య జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగిందన్నారు. గత మూడు నెలల్లో 26 జిల్లాల్లో 8 వందల నిషేధిత భూముల సమస్యలను పరిష్కరించడం జరిగిందని, అందులో బాపట్ల జిల్లాకు సంబంధించి 350 నిషేదిత భూములు సమస్యను పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఈ మధ్య మన జిల్లా నుండి ఒక రైతు కలెక్టరేట్ వచ్చి నా భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలిని మాకుతురికి వివాహం చేయాలి భూమిని అమ్మదలుచుకోవాల్సిన అవసరం వచ్చిందని అర్జి పెట్టుకోవడం జరిగింది. నేను మీ సమస్యను రెండు వారాల్లోగా పరిష్కారం చేస్తానని చెప్పడంతో ఆ రైతుకు నమ్మకం కలగలేదు కానీ కలెక్టర్ గారు చెప్పారని నమ్మకంతో వెళ్లడం జరిగింది. ఆ రైతుకు సంబంధించిన భూమిని రెండు వారాల్లోగా నిషేధిత జాబితా నుండి పేరు తొలగించి ప్రొసీడింగ్ కాపీని వాట్సాప్ మరియు బై పోస్టు ద్వారా రైతుకు పంపించడం జరిగింది. దీంతో రైతు సంతోషంగా స్వీట్ బాక్స్ తీసుకొని కలెక్టరేట్ రావడం జరిగిందని తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పీజీఆర్ఎస్ లో కూడా ఎక్కువ భూ సమస్యలు రావడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కోసం రెవెన్యూ అధికారులు క్షత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడి సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అయితే కొన్ని కుటుంబంలోనే భూ సమస్యలకు సంబంధించి రైతులు రెవెన్యూ అధికారుల వద్దకు రావడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ భూ సమస్యలు రెవిన్యూ అధికారులు పరిష్కారం చేయలేరని తెలిపారు. భూమి ఉన్న రైతులు అందరికీ ఒక విన్నపం 65 సంవత్సరం నిండిన ప్రతి రైతు తమకున్న భూమిని పిల్లలు అందరికి సమానంగా వ్రాసివివ్వండి, ఇంకా ఎప్పటికి ఆ కుటుంబంలో భూ సమస్యలు రావని రైతులకు సూచించారు.నిషేధిత జాబితా నుండి పేరు తొలగించడం చుక్కల భూములు అడంగలు వన్ బి వంటి రకాల రెవెన్యూ సమస్యలకు సంబంధించి పరిష్కారం కోసం మీ గ్రామంలోని సచివాలయానికి వెళ్లి ఈ సేవ ద్వారా చలానా చెల్లించి గ్రామ సచివాలయంలో ఇస్తే ఇలాంటి భూ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కారం చేసుకోవచ్చని రైతులకు సూచించారు. ప్రతి శనివారం జిల్లా కలెక్టరేట్లో సీనియర్ సిటిజన్ కు నిర్వహించే కోర్టు కేసులో కూడా ఎక్కువ భూ సమస్యలకు సంబంధించి వస్తుంటాయని తెలిపారు. గ్రామ పెద్దలు మీరే కుటుంబ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని మరికొన్ని దారి సమస్యలు కూడా రైతులే పరిష్కరించుకోవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, తహశీల్దార్ బ్రహ్మయ్య, గ్రామ సర్పంచ్ యన్.ఆనంతమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాష హిందీ



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 10: ప్రపంచంలో అధికంగా మాట్లాడే భాషల్లో హిందీ భాష కూడా ఒకటని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ పేర్కొన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో శనివారం పట్టణం లోని జమేదారు పేటలో జరిగిన ప్రపంచ హిందీ భాషా దినోత్సవ సభకు నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. భారతదేశంలో మాట్లాడే భాషల్లో హిందీ ప్రథమ స్థానంలో ఉందని వర్మ వెల్లడించారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ హిందీ భాష స్వాతంత్ర్య సమర సమయంలో దేశ సమైక్యతకు ఎంతో దోహదపడినదని తెలియజేశారు . హిందీ భాష అభివృద్ధికి మహాత్మా గాంధీ ఎంతో కృషి చేశారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ సెప్టెంబరు 14వ తేదీని జాతీయ హిందీ భాషా దినోత్సవం గా జనవరి 10వ తేదీ ప్రపంచ హిందీ భాష దినోత్సవం గా జరుపుకుంటారని తెలియజేశారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూహిందీభాషకు మాతృక సంస్కృత భాష అని లిపి దేవనాగరి అని తెలియజేశారు. ఈ సభలో ఎం జాకబ్ కీర్తి వెంకయ్య కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి కే కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12 న జిల్లా కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పి జి ఆర్ ఎస్ కు హాజరు కావాలి**
**ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు గతం లో పి జి ఆర్ ఎస్ లో ప్రజల సమస్యల అర్జీల పై**
**జిల్లా అధికారులతో సమావేశం: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోదకుమార్**



**రాయల్ జర్నలిజం (బాపట్ల),జనవరి 10 :**
ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డాక్టర్ వి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్ లో మండల తహశీల్దార్లు కార్యాలయాలలో ను తహశీల్దార్లు, ఎంపీ డి ఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## శ్రీ భార్గవి హైస్కూల్ లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు




**రాయల్ జర్నలిజం (కర్లపాలెం), జనవరి 10:**మండల కేంద్రంలోని శ్రీ భార్గవి హై స్కూల్ నందు నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి సంబరాలు సందర్భంగా పాఠశాల ఆవరణను తెలుగుదనం ఉట్టిపడేలా రంగవల్లులు, చెరుకు గడలు, గొబ్బెమ్మలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఉదయమే పాలపొంగలతో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు గంగిరెద్దుల నృత్య విన్యాసాలతో చూపరులను అల్లరింప చేశాయి. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో వివిధ సాంప్రదాయపు సంక్రాంతి నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం గ్రామీణ క్రీడలను నిర్వహించారు. రంగవల్లుల పోటీలు, కుర్చీలాటలు, లెమన్ స్పూన్ ఆటలలో గెలుపొందిన వారికి పాఠశాల సెక్రెటరీ కరస్పాండెంట్ పివి సురేష్ బహుమతులను అందజేశారు. అనంతరం బొమ్మలకు నిర్వహించి చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. చివరిగా భోగి మంటలు వేసి పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు దివ్య, సునీత, రిజ్వాన, ప్రేమావతి, లతా, లక్ష్మి ప్రసన్న, చక్రవర్తి, వేణు, సాహితి, నాగమ్మ, బేబీ సత్యవతి, శివప్రసాద్, లక్ష్మి, దుర్గ, నాజియా తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రకు చెందిన డెకాయిటీ గ్యాంగ్ అరెస్ట్

- ముఠా సభ్యుల వద్ద నుంచి రూ.6,72,700/- నగదు, ఒక కత్తి, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం
- బ్యాంకు మేనేజర్ నుంచి ఎనిమిది లక్షల నగదుతో తిరుపతి బయలుదేరిన డెకాయిటీ గ్యాంగ్
- అత్యంత వేగంగా స్పందించి గ్యాంగ్ సభ్యులను పట్టుకున్న బాపట్ల జిల్లా పోలీసులు



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 10:**
శనివారం సాయంత్రం సుమారు 3 గంటల సమయంలో బాపట్ల జిల్లాలోని బాపట్ల, చీరాల రైల్వే స్టేషన్ల వద్ద ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది. ప్రజలంతా ఏమి జరిగిందో అనుకుంటున్న సమయంలో, అప్పుడే వచ్చిన కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలును బాపట్ల జిల్లా పోలీసు యంత్రాంగం ఆకస్మికంగా తనిఖీ చేసి మహారాష్ట్రలో డెకాయిటీ చేసి వస్తున్న గ్యాంగ్‌ను అత్యంత చాకచక్యంగా, నైపుణ్యంతో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 6,72,700/- నగదు, ఒక కత్తి, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేవలం మూడు నిమిషాలలోనే డెకాయిటీ గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్న బాపట్ల పోలీసులను ప్రయాణికులు ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ, మహారాష్ట్ర రాష్ట్రం హింగోలి నగరం, జిల్లా పరిధిలోని మహారాష్ట్ర మధ్యవర్తి సహకారి కోఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ వద్ద నుంచి ఎనిమిది లక్షల రూపాయలు డెకాయిటీ చేసి ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తున్నా రనే సమాచారంతో, మహారాష్ట్ర పోలీస్ శాఖ అభ్యర్థన మేరకు సమాచారం అందిన వెంటనే బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.బాపట్ల, చీరాల రైల్వే స్టేషన్ల వద్ద డీఎస్పీ స్థాయి అధికారులతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలును ఏకకాలంలో ఆకస్మికంగా తనిఖీ చేసి రైలులో ప్రయాణిస్తున్న ఐదుగురు సభ్యులున్న డెకాయిటీ గ్యాంగ్‌ను ముఠాను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 6,72,700/- నగదు, ఒక కత్తి, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.తదుపరి దర్యాప్తు నిమిత్తం ఈ ముఠా సభ్యులను, అలాగే స్వాధీనం చేసుకున్న నగదు మరియు వస్తువులను మహారాష్ట్ర పోలీస్ శాఖకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. పండుగ సెలవుల నేపథ్యంలో అత్యంత రద్దీగా ఉన్న రైలులో నుంచి కేవలం 3 నిమిషాల వ్యవధిలోనే నిందితులను పట్టుకుని నగదును స్వాధీనం చేసుకున్న బాపట్ల జిల్లా పోలీసుల చురుకుదనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రత్యేకంగా అభినందించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో తక్షణమే స్పందించి, చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు, ఎస్ఐ విజయ్ కుమార్ , పోలీస్ సిబ్బందిని, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని, వారి బృందాన్ని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఏపీలో కొత్తగా మరో విమానాశ్రయం..

## ఆ ప్రచారాన్ని నమ్మొద్దు, స్పెషల్ ఆఫీసర్ క్లారిటీ




అమరావతి : శ్రీకాకుళం జిల్లా పలాసలో కార్గో విమానాశ్రయం నిర్మాణంపై అపోహలు వీడాలని ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు సూచించారు. రైతుల అంగీకారంతోనే భూసేకరణ జరుగుతోందని, రెట్టింపు పరిహారం, ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. మొత్తం 1383 ఎకరాల భూమి అవసరం కాగా, భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఇది జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు పలాస కార్గో ఎయిర్‌పోర్ట్ భూసేకరణ దిశగా అడుగులు పడుతున్నాయి.శ్రీకాకుళం జిల్లా పలాస ప్రాంతంలో కార్గో విమానాశ్రయం ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఎయిర్‌పోర్టుపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. వజ్రపుకొత్తూరు మండల కార్యాలయంలో తహసీల్దార్ సీతారామయ్యతో కలిసి వివరాలు వెల్లడించారు. విమానాశ్రయాన్ని రైతుల అభిప్రాయాల మేరకే నిర్మిస్తున్నామని.. ఎవరినీ బలవంతంగా భూములు ఇవ్వమని అడగడం లేదన్నారు. భూములు కోల్పోయిన వారికి రెట్టింపు పరిహారం (ఆర్‌ఆర్ ప్యాకేజీ)తో పాటు ఉపాధి అవకాశాలు, భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మొత్తం 652 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూములను మొదటి దశలో బిడిమి, మెట్టూరు, చీపురుపల్లి పంచాయతీల పరిధిలో గుర్తించినట్లు వెంకటేశ్వరరావు వివరించారు. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం కోసం సీఆర్‌జెడ్, అటవీ శాఖ వంటి అనుమతులు తీసుకోవాల్సి ఉందన్నారు. 15 మందితో కూడిన బృందంతో ప్రతి రైతుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం వజ్రపుకొత్తూరు, మందస మండలాల్లో భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం అవసరమైన భూమిని సేకరించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ మేరకు అధికారులు భూసేకరణ పనులు ముమ్మరం చేశారు. మొత్తం 1383.71 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఇందులో ప్రైవేటు భూమి 1088.59 ఎకరాలు కాగా, ప్రభుత్వ భూమి 295.12 ఎకరాలు ఉంది. బిడిమి గ్రామంలోనే అత్యధికంగా 254.98 ఎకరాల భూమిని సేకరించాల్సి వస్తోంది. భూసేకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు అధికారులకు సూచించారు. సర్వేలు నిర్వహించి, భూసేకరణకు అవసరమైన అన్ని పనులు పూర్తి చేయాలని వారు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు, పలాస ఆర్డీవో వెంకటేష్ శనివారం బేతాళపురం, బిడిమి, అనకాపల్లి, ఒంకులూరు గ్రామాల్లోని భూములను పరిశీలించారు. ఈ పరిశీలన భూసేకరణ ప్రక్రియలో ఒక ముఖ్యమైన అడుగు.మూలపేటలో విమానాశ్రయం నిర్మించాలనే ప్రభుత్వ ప్రణాళిక చివరికి పలాస నియోజకవర్గానికి మారింది. మొదట మూలపేటలో నౌకాశ్రయం, ఇండస్ట్రియల్ క్లస్టర్‌తో పాటు విమానాశ్రయం ఏర్పాటు చేయాలని భావించారు. వాణిజ్య, కార్గో, లాజిస్టిక్స్ రవాణాకు ఇది ఉపయోగపడుతుందని, జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు అంచనా వేశారు. అయితే ఇప్పుడు పలాస నియోజకవర్గంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంగా దీన్ని నిర్మించాలని నిర్ణయించారు. భూసేకరణ పనులు ప్రారంభమయ్యాయి.

# ఏపీలో రైలు ప్రయాణికులు ఎగిరి గంతేసే వార్త..



అమరావతి : శ్రీకాకుళం జిల్లా వాసులకు రైల్వేబోర్డు గుడ్ న్యూస్ చెప్పింది. మూడు వీకెండ్ రైళ్లకు కొత్తగా హాల్ట్ ఇచ్చారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే 150 ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ రైళు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా అందుబాటులో ఉంటాయి.శ్రీకాకుళం జిల్లా వాసులకు రైల్వేబోర్డు శుభవార్త చెప్పింది. జిల్లా మీదుగా వెళ్లే మూడు వీకెండ్ రైళ్లకు రైల్వే స్టేషన్‌లలో కొత్తగా హాల్ట్ ఇచ్చారు. ఈ మూడు రైళ్లు ఇకపై ఇచ్ఛాపురం, సోంపేట ఆర్‌ఎస్, పలాస, శ్రీకాకుళం రోడ్ స్టేషన్లలో ఆగడానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ఈ రైళ్లలో రెండు అమృత్‌భారత్ రైళ్లు కాగా.. ఒకటి వీకెండ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఉంది. ఈ రైళ్లు ఎప్పుడు నడుస్తాయో రైల్వేబోర్డు త్వరలో ప్రకటించనుంది.ఎస్ఎంవీటీ బెంగళూరు-రాధికాపూర్ (16223, 16224) వీకెండ్ రైలు, నాగర్‌కోయిల్-న్యూజల్పాయ్‌గురి (20603, 20604), తిరుచురాపల్లి-న్యూజల్పాయ్‌గురి (20609, 20610) రెండు అమృత్‌భారత్ రైళ్లు జిల్లాలోని ఈ నాలుగు రైల్వే స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లు ఆయా స్టేషన్లలో ఆగేలా కృషి చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కూటమి ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలు, ఒడిశా ప్రాంత ప్రయాణికులు,కృతజ్ఞతలు తెలిపారు. ఈ రైళ్ల వల్ల ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని భావిస్తున్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే కీలక చర్యలు చేపట్టింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సుమారు 150 ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఈ ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయి. తిరుపతి, షిరిడీ వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లేవారికి కూడా ప్రత్యేక రైళ్లు కేటాయించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, కొన్ని ముఖ్యమైన రైళ్లను చర్లపల్లి, కాచిగూడ, లింగంపల్లి స్టేషన్లకు మళ్లించారు. మరికొన్ని రైళ్లను తాత్కాలికంగా వేరే స్టేషన్ల నుండి నడపాలని అధికారులు నిర్ణయించారు. స్టేషన్లలో రద్దీని తగ్గించి, ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఈ మార్పుల ముఖ్య ఉద్దేశ్యం.దక్షిణ మధ్య రైల్వే అధికారులు సంక్రాంతి పండుగ సమయంలో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి, అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ ప్రణాళికలో భాగంగా, మొత్తం 150 ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. ఈ రైళ్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకే కాకుండా, దేశంలోని ఉత్తర, తూర్పు, దక్షిణ భారత ప్రాంతాలకు కూడా ప్రయాణికులను చేరవేస్తాయి. పండుగ సమయంలో భక్తులు ఎక్కువగా వెళ్లే తిరుపతి, షిరిడీ వంటి పుణ్యక్షేత్రాలకు కూడా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల ఆయా ప్రాంతాలకు వెళ్లే భక్తులకు ప్రయాణం సులభతరం అవుతుంది. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు రైల్వే శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. ఈ క్రమంలో, కొన్ని ముఖ్యమైన రైళ్లను చర్లపల్లి, కాచిగూడ, లింగంపల్లి స్టేషన్లకు దారి మళ్లించారు. అలాగే, మరికొన్ని రైళ్లను తాత్కాలికంగా వేరే స్టేషన్ల నుండి నడపాలని అధికారులు నిర్ణయించారు. ఈ మార్పులన్నీ స్టేషన్లలో రద్దీని తగ్గించి, ప్రయాణికులకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందించడానికేనని అధికారులు స్పష్టం చేశారు.

# కొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవేపై టీడీపీ ఎమ్మెల్యే డ్యాన్సులు.. అనుచరులతో కలిసి స్టెప్పులు, వీడియో వైరల్



అమరావతి : చింతలపూడి ఎమ్మెల్యే రోషన్‌కుమార్, జంగారెడ్డిగూడెం వెళ్లే మార్గంలో గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేపై అనుచరులతో కలిసి సరదాగా డ్యాన్స్ చేశారు. పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకరంగా ఉన్న ఈ రహదారి అందాలను ఆస్వాదిస్తూ ఈ రీల్ చేశారు. త్వరలో ప్రారంభంకానున్న ఈ హైవే నిర్మాణం పూర్తయింది, ఇది ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. సంక్రాంతి సందర్భంగా ఈ హైవేపైకి వాహనాలను అనుమతించాలని భావిస్తున్నారు.టీడీపీ ఎమ్మెల్యే గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేపై డ్యాన్స్ చేశారు.. అనుచరులతో కలిసి సరదాగా, స్టైల్‌గా నాలుగు స్టెప్పులేశారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శుక్రవారం ఉదయం జంగారెడ్డిగూడెం వెళ్లే మార్గంలో గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేపై సరదాగా రీల్ చేశారు. రేచర్ల సమీపంలో నేషనల్ హైవేను పరిశీలిస్తూ తన అనుచరులుతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ వీడియో ఇన్‌స్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. త్వరలో ప్రారంభంకానున్న ఈ జాతీయ రహదారి పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకరంగా ఉండటంతో, ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ అలా సరదాగా డ్యాన్స్ చేయాలనిపించిందని ఎమ్మెల్యే రోషన్‌కుమార్ తెలిపారు.ఈ వీడియో చూసిన నెటిజన్లు ఎమ్మెల్యేను ప్రశంసిస్తున్నారు. కొందరు ఆయన సరదాగా ఉండటాన్ని మెచ్చుకుంటే, మరికొందరు రహదారి అందాలను చూసి ఆనందిస్తున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం పూర్తయింది. దీనిని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ రహదారి చింతలపూడి నుంచి జంగారెడ్డిగూడెం వరకు వెళ్తుంది. ఈ మార్గంలో ప్రయాణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని చెబుతున్నారు.ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు నిర్మించిన యాక్సిస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేపై వాహనాల రాకపోకలకు మార్గం సుగమం అయింది. చీనా× అధికారులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు ఈ హైవేపై వాహనాలను అనుమతించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 162.10 కిలోమీటర్ల పొడవున్న ఈ హైవేలో, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 56.88 కిలోమీటర్లు, ఏలూరు జిల్లాలో దాదాపు 40 కిలోమీటర్లు విస్తరించి ఉంది. కోర్టు కేసుల కారణంగా రేచర్ల, కన్నాయగూడెం సమీపంలో నిలిచిపోయిన పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి. కేవలం రెండు కిలోమీటర్ల మేర పనులు పెండింగ్‌లో ఉన్నా, మిగిలిన రహదారి నిర్మాణం పూర్తయింది. మరో రెండు నెలల్లో మిగిలిన పనులు కూడా పూర్తి అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ హైవే పూర్తయితే, ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు ప్రయాణం సులభతరం అవుతుంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే అంటే, కొత్తగా నిర్మించిన రహదారి. దీనివల్ల వాహనాలు వేగంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రయాణించవచ్చు. ఈ రహదారి నిర్మాణం వల్ల ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ముఖ్యంగా, ఖమ్మం, దేవరపల్లి మధ్య రాకపోకలు సాగించేవారికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే వాహనాలు ఈ హైవేపై పరుగులు తీస్తాయని అధికారులు తెలిపారు. ఈ హైవే పూర్తయితే, రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని చెబుతున్నారు. అంతేకాదు హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేవారికి కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

# జిల్లాల వారీగా ఉద్యోగాల భర్తీ.. నెలకు రూ.15వేల నుంచి రూ.21 వేలు జీతం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని కేజీబీవీ పాఠశాలల్లో మహిళలకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీకి దరఖాస్తు గడువు దగ్గర పడుతోంది.. ఈ నెల 11 వరకు మాత్రమే దరఖాస్తుకు అవకాశం ఉంది. ఈ మేరకు కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పలు ఖాళీలున్నాయి. ఆసక్తి గల మహిళలు వెంటనే దరఖాస్తు చేసుకోండి. ఎంపికైన వారికి మంచి జీతాలు అందిస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.ఆంధ్రప్రదేశ్‌లోని కేజీబీవీ (ఖ+దీఎ) పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ఈ నెల 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే చాలా మంది దరఖాస్తులు పంపించారు. గడువు దగ్గర పడేసరికి ఇంకా ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఈ ఖాళీలకు కేవలం మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎంపిక ప్రక్రియలో భాగంగా, అభ్యర్థుల ప్రతిభను బట్టి 1:1 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు పిలుస్తారు. అంటే, ప్రతి ఖాళీకి ఇద్దరు అభ్యర్థులను ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా, మొదటగా తాత్కాలిక ఎంపిక జాబితాను ఈ నెల 19వ తేదీన విడుదల చేస్తారు. ఆ తర్వాత, తుది ఎంపిక జాబితాను ఈ నెల 28వ తేదీన ప్రకటిస్తారు. ఈ విధంగా, అర్హులైన మహిళా అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) పెద్ద ఎత్తున బోధనేతర సిబ్బందిని నియమిస్తున్నారు. ఖాళీగా ఉన్న బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ ప్రస్తుతం జరుగుతోంది. ఈ ఉద్యోగాలకు ఆకర్షణీయమైన జీతాలు అందిస్తున్నారు. నెలకు రూ.15,000 నుండి రూ.21,000 వరకు జీతం లభిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కారణంగా, వేలాది మంది అభ్యర్థులు ఈ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ముఖ్యంగా, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ విద్యార్హతలు కలిగిన పోస్టులకు పోటీ ఎక్కువగా ఉంది. చాలా మంది ఈ అర్హతలతో దరఖాస్తు చేసుకుంటున్నారని సమాచారం.కేజీబీవీలలో ప్రస్తుతం స్వీపర్లు, కుక్‌లు, హెడ్ కుక్‌లు, నైట్ మరియు డే వాచ్‌మెన్లు, అటెండర్లు, స్కావెంజర్లు వంటి సిబ్బంది పనిచేస్తున్నారు. వీరందరికీ నెలకు రూ.7,500 చొప్పున వేతనం అందుతోంది. ఇప్పుడు విడుదలైన నోటిఫికేషన్, వీరు ప్రస్తుతం పనిచేస్తున్న ఖాళీల కోసమే. కాబట్టి, ప్రస్తుతం పనిచేస్తున్న వారే ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అయితే, వారికి సర్వీసు సర్టిఫికేట్లు ఇవ్వకూడదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మూడేళ్లుగా తమ స్థానాల్లోనే పనిచేస్తున్న తమకు, ఈ నోటిఫికేషన్ ద్వారా కొత్తవారికి అవకాశం కల్పించడంపై ప్రస్తుత సిబ్బంది తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తమ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, కొత్తవారికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కేజీబీవీ పాఠశాలల్లో 111 ఖాళీలను భర్తీ చేయడానికి సమగ్ర శిక్ష అభియాన్




(సూూ) నోటిఫికేషన్ విడుదల చేసింది. కర్నూలు జిల్లాలో మొత్తం 32 పోస్టులు భర్తీ చేయనున్నారు. వీటిలో కేజీబీవీ టైప్-3 అటెండరు మూడు, హెడ్ కుక్ నాలుగు, అసిస్టెంట్ కుక్ పది, డే మరియు నైట్ వాచ్‌మెన్ పదకొండు, స్కావెంజర్ మూడు, స్వీపర్ ఒక పోస్టు ఉన్నాయి. ఇవే కాకుండా, వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ మూడు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ పన్నెండు, ఏఎన్ఎం (ఆరోగ్య కార్యకర్త) పోస్టులు ఎనిమిది కూడా ఈ నియామకాల్లో భాగంగా ఉన్నాయి.నంద్యాల జిల్లాలో మొత్తం 56 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైంది. కేజీబీవీ టైప్-3లో ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు ఐదు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు తొమ్మిది ఉన్నాయి. అలాగే, ఏఎన్ఎంలు 9, అకౌంటెంట్ ఒకటి, హెడ్ కుక్ రెండు, అసిస్టెంట్ కుక్ ఐదు, డే వాచ్‌మెన్ ఒకటి, నైట్ వాచ్‌మెన్ నాలుగు, అటెండర్ ఒకటి, స్వీపర్ మూడు, స్కావెంజర్ ఒకటి పోస్టులు కేటాయించారు. కేజీబీవీ టైప్-4లో వార్డెన్ పోస్టులు నాలుగు, పార్ట్‌టైం టీచర్లు ఐదు ఉన్నాయి. వంటగదిలో హెడ్ కుక్ రెండు, అసిస్టెంట్ కుక్ రెండు, చౌకీదార్ రెండు పోస్టులు భర్తీ చేయనున్నారు. టైప్-3 కేజీబీవీ అంటే అక్కడ విద్యార్థులకు వసతితో పాటు, అక్కడే బోధన కూడా ఉంటుంది. టైప్-4 కేజీబీవీల్లో విద్యార్థులకు వసతి గృహాలు ఉంటాయి. అయితే, వారికి పాఠాలు మాత్రం దగ్గరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో చెబుతారు. హాస్టల్స్‌లో వంట పనుల కోసం అవసరమైన సిబ్బందిని ఇప్పుడు నియమించనున్నారు.

# ఏపీలో మరొకరికి కేబినెట్ హోదా.. ప్రభుత్వం ఉత్తర్వులు, నెలకు జీతం ఎంతో తెలుసా!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ఎస్. బొజ్జిరెడ్డికి కేబినెట్ హోదా కల్పించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. బొజ్జిరెడ్డి టీచర్‌గా పనిచేసి, బీజేపీలో క్రియాశీలకంగా ఉన్నారు. ఆయనతో పాటు ఎస్టీ కమిషన్ సభ్యులను కూడా నియమించారు. మరోవైపు ఏపీ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 97 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ఎస్ బొజ్జిరెడ్డికి కేబినెట్ హోదా కల్పించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.. కేబినెట్ హోదాకు అనుగుణంగా జీతభత్యాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షమ శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఏడాది మే నెలలోనే బొజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పదవి దక్కింది. ఆయనది అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం. బొజ్జిరెడ్డి టీచర్‌గా పనిచేశారు.. ఆ తర్వాత బీజేపీలో చేరి యాక్టివ్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు రాష్ట్రంలో చాలా కీలకమైన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పదవి లభించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గతంలో ముగ్గురు నామినేటెడ్ పదవులు ఉన్నవారికి కేబినెట్ హోదా కల్పించిన సంగతి తెలిసిందే. వీరిలో ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్, ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌లకు కేబినెట్ హోదా కల్పించారు. అలాగే వివిధ కార్పొరేషన్లు, బోర్డుల ఛైర్మన్‌ల జీతాలను కూడా నిర్ణయించిన సంగతి తెలిసిందే. 12 కార్పొరేషన్ల ఛైర్మన్‌లను ాూ కేటగిరీలో చేర్చగా.. మరో ఆరు సంస్థల ఛైర్మన్‌లను దీ కేటగిరీలో చేర్చారు. ాూ కేటగిరిలో ఛైర్మన్‌లకు నెలకు రూ.1.25 లక్షలతో పాటుగా అలవెన్సులు కలిపి రూ.2లక్షల77వేల500 వరకు జీతం ఉంటుంది. దీ కేటగిరీ ఛైర్మన్‌లకు నెలకు రూ.60వేల జీతంతో పాటుగా అలవెన్సులు కలిపి రూ.1,93,500 జీతం వరకు చెల్లిస్తారు.బొజ్జిరెడ్డిది అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం మండలం బోలగొండ. ఆయన కొండరెడ్డి అనే గిరిజనుడు. మొదట్లో గిరిజన సంక్షమ శాఖలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు.. ఆ తర్వాత ఆర్‌ఎస్ఎస్‌లో కూడా కీలకంగా పనిచేశారు. 2009లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ తరపున రంపచోడవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆయన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కూటమి ప్రభుత్వం, బీజేపీకి కేటాయించాల్సిన నామినేటెడ్ పదవుల జాబితాలో భాగంగా, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని బొజ్జిరెడ్డికి కేటాయించింది. ఎస్టీ కమిషన్ సభ్యులుగా.. రంపచోడవరానికి చెందిన గొర్లె సునీత, కురుపాంకు చెందిన కద్రక మల్లేశ్వరరావు, పోలవరానికి చెందిన కాకి లక్ష్మ, అరకు వ్యాలీకి చెందిన సాయిరాం కిల్లో, గుంతకల్లుకు చెందిన పి.వెంకటప్పుల్ని నియమించారు. ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సహా సభ్యులు రెండేళ్ల పాటూ పదవిలో ఉంటారు.ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య, కుటుంబ సంక్షమ శాఖ పరిధిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 97 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 12 నుంచి 27 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూపర్ స్పెషాలిటీల్లోని క్లినికల్, నాన్-క్లినికల్ విభాగాల్లో ఈ నియామకాలు జరుగుతాయి. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 12వ తేదీ నుండి 27వ తేదీ రాత్రి 11.59 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఏపీఎంఎస్‌ఆర్‌బీ సూచించింది.

# డిగ్రీ విద్యార్థులకు గుడ్ న్యూస్.. చదువుతో పాటు స్టైఫండ్, వచ్చే ఏడాది నుంచే..!

హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్న్‌షిప్ తప్పనిసరి కానుంది. విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు స్టైఫండ్ అందించేందుకు ఆర్థిక నమూనాను సిద్ధం చేస్తున్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం పట్టాలు ఉంటే సరిపోదు.. కంపెనీల అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని ఐటీ, పారిశ్రామిక రంగాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ విద్యాశాఖ ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖపై నిర్వహించిన సమీక్షల్లో విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంచాలని ఆదేశించడంతో విద్యాశాఖ ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. వచ్చే విద్యాసంవత్సరం (2026-27) నుండి ఈ నూతన విధానం అమల్లోకి రానుంది.ప్రతిపాదిత ప్రణాళిక ప్రకారం.. డిగ్రీ మూడవ సంవత్సరంలో ఒక సెమిస్టర్‌ను పూర్తిగా ఇంటర్న్‌షిప్ లేదా అప్రెంటిస్‌షిప్ కోసం కేటాయించనున్నారు. విద్యార్థులు తమ విద్యాసంబంధిత పరిశ్రమలు, కార్యాలయాలు లేదా వ్యాపార సంస్థల్లో ప్రత్యక్షంగా పనిచేస్తూ శిక్షణ పొందాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థుల్లో అత్యధికులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు కావడంతో వారు ఉచితంగా ఇంటర్న్‌షిప్ చేసేందుకు మొగ్గు చూపకపోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే శిక్షణ కాలంలో విద్యార్థులకు నెలకు కొంత మొత్తాన్ని స్టైఫండ్ రూపంలో అందించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మొత్తాన్ని సంబంధిత యూనివర్సిటీలు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి, శిక్షణ ఇచ్చే పరిశ్రమలు సంయుక్తంగా భరించేలా ఒక ఆర్థిక నమూనాను సిద్ధం చేస్తున్నారు .ఇంటర్న్‌షిప్ ప్రాధాన్యతను గుర్తిస్తూ ఏఐసీటీఈ , యూజీసీ వంటి నియంత్రణ సంస్థలు ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేశాయి. ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఉన్నత విద్యామండలి నియమించిన నిపుణుల కమిటీ కూడా బీటెక్ రెండో ఏడాది, మూడో ఏడాదిలో ఇండస్ట్రియల్ ఇంటర్న్‌షిప్‌లను తప్పనిసరి చేయాలని సిఫారసు చేసింది. దీనివల్ల విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంతాలను వాస్తవ పని వాతావరణంలో ఎలా అన్వయించాలో నేర్చుకుంటారు. కేవలం ఇంజినీరింగ్ మాత్రమే కాకుండా.. సాధారణ డిగ్రీ చదివే విద్యార్థులకు కూడా ఈ వెసులుబాటు కల్పించడం



ద్వారా వారిని మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా సిద్ధం చేయవచ్చని విద్యాశాఖ భావిస్తోంది.అయితే, ఈ మహత్తర పథకం అమలులో కొన్ని ఆటంకాలు కూడా ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బీటెక్ విద్యార్థులకే సరైన ఇంటర్న్‌షిప్ అవకాశాలు దొరకడం లేదు. విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సమన్వయం లోపించడం ప్రధాన సమస్యగా మారింది. మరోవైపు యూనివర్సిటీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయి. బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు ఇవ్వడానికే నిధుల కొరత ఎదుర్కొంటున్న తరుణంలో లక్షలాది మంది డిగ్రీ విద్యార్థులకు స్టైఫండ్ ఎలా చెల్లించగలమని వైస్ ఛాన్సలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలకు డ్రగ్ కంట్రోల్ బోర్డ్ కీలక హెచ్చరిక..

**మీ పిల్లలకు ఈ సిరప్ వాడుతున్నారా.. వెంటనే ఆపేయండి**




హైదరాబాద్: తెలంగాణ డ్రగ్ కంట్రోల్ పిల్లల కోసం వాడే ఆల్మంట్-కిడ్ సిరప్‌పై కీలక హెచ్చరిక జారీ చేసింది. ఈ సిరప్‌లో ప్రమాదకరమైన ఇథిలీన్ గ్లైకాల్ విష పదార్థం కల్తీ అయినట్లు గుర్తించారు. వెంటనే దీని వాడకాన్ని నిలిపివేయాలని, అనుమానిత సిరప్ ఉంటే అధికారులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ సిరప్ బ్యాచ్ నంబర్‌ూూ-24002 అని వెల్లడించారు. దీనికి సంబంధించి టోల్-ఫ్రీ నంబర్ 1800-599-6969 కు కాల్ చేయవచ్చని తెలిపారు.తెలంగాణ ప్రజలకు డ్రగ్ కంట్రోల్ కీలక హెచ్చరిక జారీ చేసింది. పిల్లలకు వినియోగించే ఒక సిరప్ వినియోగంపై కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఆల్మంట్-కిడ్ సిరప్ వాడకాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సిరప్ వినియోగం గురించి.. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ , ఈస్ట్ జోన్, కోల్‌కతా నుంచి తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌కు హెచ్చరిక అందింది. ఈ సిరప్‌లో ప్రమాదకరమైన ఇథిలీన్ గ్లైకాల్ అనే విషపూరిత పదార్థం కల్తీ అయినట్లు గుర్తించారు.ఈ విషయం తెలిసిన వెంటనే, తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్రవ్యాప్తంగా చర్యలు చేపట్టింది. దీని గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఈ సిరప్ వినియోగిస్తున్నట్లయితే.. వెంటనే దాని వాడకం ఆపేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా ఈ సిరప్ వాడుతుంటే.. దాని గురించి అధికారులకు తెలియజేయాలని తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అధికారులు సూచించారు.ఇథిలీన్ గ్లైకాల్ కల్తీ అయినట్లు గుర్తించిన సిరప్ వివరాలు ఇలా ఉన్నాయి. ఆల్మంట్-కిడ్ సిరప్ (లెవోసెటిరిజైన్ డైహైడ్రోక్లోరైడ్, మోంటెలుకాస్ట్ సోడియం సిరప్). దీని బ్యాచ్ నంబర్‌ూూ-24002. ఈ సిరప్‌ను జనవరి 2025లో తయారు చేశారు, ఇది డిసెంబర్ 2026 వరకు చెల్లుబాటు అవుతుంది. ఈ సిరప్‌ను బీహార్‌లోని వైశాలిలో ట్రైడస్ రెమెడీస్ అనే సంస్థ తయారు చేసింది.ప్రజలు తమ వద్ద ఈ సిరప్ ఉంటే, వెంటనే వాడటం ఆపేయాలి. ఆలస్యం చేయకుండా దగ్గరలోని డ్రగ్స్ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. లేదా, తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌కు నేరుగా టోల్-ఫ్రీ నంబర్ 1800-599-6969 ద్వారా కూడా తెలియజేయవచ్చు. ఈ నంబర్ పని దినాలలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంటుంది.రాష్ట్రంలోని డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు, సహాయ సిబ్బంది.. ఈ సిరప్ బ్యాచ్‌ను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. రిటైలర్లు, వ్యాపారులు, పంపిణీదారులు, ఆసుపత్రులను అప్రమత్తం చేసి, ఈ సిరప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ పంపిణీ చేయవద్దని, అమ్మవద్దని సూచించారు. తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఇప్పటికే ఈ విషయంలో చర్యలు ప్రారంభించింది. ఈ సిరప్ వల్ల ఎవరికీ ఎలాంటి హాని జరగకుండా చూస్తున్నారు.ఇథిలీన్ గ్లైకాల్ విష ప్రభావం వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి అవసరమైన మందులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని ఆసుపత్రులకు సూచనలు చేశారు. ఇథిలీన్ గ్లైకాల్ అనేది ఒక రసాయనం. ఇది ఎక్కువగా యాంటీఫ్రీజ్‌లో వాడతారు. కానీ, మందుల్లో కల్తీ అయితే చాలా ప్రమాదకరం. ఇది కిడ్నీలను దెబ్బతీస్తుంది, మెదడుకు హాని కలిగిస్తుంది, కొన్నిసార్లు ప్రాణాంతకం కూడా కావచ్చు. పిల్లలకు ఇది మరింత ప్రమాదకరం.

# కొత్త వెహికల్ కొంటున్నారా? రిజిస్ట్రేషన్ టెన్షన్ అవసరం లేదు..

హైదరాబాద్: కొత్త వాహనాలు కొనుగోలు చేసేవారికి తెలంగాణ రవాణా శాఖ శుభవార్త అందించింది. ఇకపై వాహన డీలర్ల వద్దనే తాత్కాలిక, శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కానుంది. ఈ నూతన విధానం వచ్చే నెల నుంచి అమలులోకి రానుంది. దీనివల్ల ఆర్టీఏ కార్యాలయాల్లో రద్దీ తగ్గి, అవినీతికి తావులేకుండా సేవలు అందుతాయి.కొత్త వాహనం కొన్నారా ? అయితే రిజిస్ట్రేషన్ కోసం ఇకపై ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. వాహనదారులకు ఊరటనిస్తూ తెలంగాణ రవాణా శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కొత్త వాహనాలకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ (ు=)తో పాటు శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా వాహన విక్రయ డీలర్ల వద్దే పూర్తి చేసేలా సరికొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ నూతన విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే నెల నుంచే ఈ సౌకర్యం అందుబాటులోకి వచ్చే అవకాశముందని రవాణా శాఖ ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు.సాధారణంగా వాహనం కొనుగోలు చేసినప్పుడు షోరూం డీలర్లు అన్ని రకాల పన్నులను ముందే వసూలు చేసినప్పటికీ, కేవలం తాత్కాలిక రిజిస్ట్రేషన్ పత్రాలను మాత్రమే అందజేసేవారు. శాశ్వత నంబరు కోసం వాహనదారులు తమ వాహనంతో సహా ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లి గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. దీనివల్ల అటు సమయం, ఇటు రవాణా ఖర్చు వృథ కావడమే కాకుండా మధ్యవర్తుల ప్రమేయం పెరిగి వాహనదారులు అదనపు భారం మోయాల్సి వచ్చేది. ఈ సమస్యలన్నింటికీ చెక్ పెడుతూ పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం డీలర్లకే ఈ బాధ్యతలను అప్పగిస్తోంది. దీనివల్ల షోరూం నుంచి వాహనం బయటకు వచ్చే సమయంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ దాదాపు పూర్తయ్యే వెసులుబాటు కలుగుతుంది.అయితే తమ వాహనానికి నచ్చిన నంబరును లేదా ఫ్యాన్సీ నంబరును కేటాయించుకోవాలనుకునే వారికి మాత్రం పాత పద్ధతే కొనసాగుతుంది. ఫ్యాన్సీ నంబర్ల కోసం ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకుని నిర్ణీత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియకు కొంత సమయం పడుతుంది కాబట్టి వారు తాత్కాలిక రిజిస్ట్రేషన్‌తో వేచి ఉండాల్సి వస్తుంది. సామాన్యులకు మాత్రం సీరియల్‌లో వచ్చే సాధారణ నంబర్లు డీలర్ పాయింట్ వద్దే ఖరారవుతాయి. ఇందుకోసం రవాణా శాఖ ఒక అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేస్తోంది. డీలర్లు వాహన పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయగానే ఆర్టీఏ అధికారులు వాటిని కార్యాలయం నుంచే పరిశీలించి ఆమోదం తెలుపుతారు.

# ఏపీలో త్వరలో ఎన్నికలు.. నాలుగు ఖాళీలు.. ఆ నలుగురి పదవీ కాలం ముగుస్తోంది!



అమరావతి : రాజ్యసభలో 73 మంది ఎంపీల పదవీకాలం మార్చి నుంచి నవంబర్ మధ్య ముగియనుంది. ఉత్తరప్రదేశ్ నుంచి అత్యధికంగా 10 మంది, మహారాష్ట్ర నుంచి ఏడుగురు, తమిళనాడు నుంచి ఆరుగురు పదవీ విరమణ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నలుగురు, తెలంగాణ నుంచి ఇద్దరు సభ్యులు కూడా బయటకు వెళ్తున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలుకానుంది, అధికార పార్టీలకే ఈ స్థానాలు దక్కే అవకాశాలున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. రాజ్యసభలో ఈ ఏడాది మార్చి నుంచి నవంబర్ మధ్య కాలంలో 73 మంది ఎంపీలు (సభ్యులు) తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకోనున్నారు. రాజ్యసభ సచివాలయం ఈ విషయాన్ని ఒక బులిటెన్‌లో వెల్లడించింది. ఈ సభ్యుల పదవీ విరమణతో పలు రాష్ట్రాల నుంచి ఖాళీలు ఉంటాయి. ఈ 73 మంది సభ్యులలో అత్యధికంగా ఉత్తరప్రదేశ్ నుంచి 10 మంది ఉన్నారు. మహారాష్ట్ర నుంచి ఏడుగురు, తమిళనాడు నుంచి ఆరుగురు సభ్యులు పదవీ విరమణ చేస్తున్నారు. పశ్చిమబెంగాల్, బిహార్ రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరి నుంచి ఐదుగురు చొప్పున సభ్యులు బయటకు వెళ్తున్నారు.ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల నుంచి నలుగురు చొప్పున రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అసోం, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ముగ్గురు చొప్పున సభ్యులు తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకుంటున్నారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, హరియాణా, జార?ండ్ రాష్ట్రాల నుంచి ఇద్దరు చొప్పున సభ్యులు పదవీ విరమణ చేస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్, మణిపుర్, మేఘాలయ, మిజోరం, అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరు చొప్పున సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు.ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన వైఎస్సార్‌సీపీకి చెందిన అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, అలాగే టీడీపీకి చెందిన సానా సతీష్‌బాబు తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకోనున్నారు. ఈ నాలుగు స్థానాలూ రాబోయే ఎన్నికల్లో కూటమి పార్టీలకే దక్కే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. ఇక తెలంగాణ విషయానికొస్తే, బీఆర్ఎస్ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన కేశవరావు రాజీనామాతో జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కూడా పదవీవిరమణ చేయనున్నారు. తెలంగాణలో ఉన్న రెండు రాజ్యసభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.మొత్తం మీద తెలుగు రాష్ట్రాలతో పాటుగా పలు రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలుకానుంది. ఏపీ, తెలంగాణలోని రాజ్యసభ స్థానాలు అధికార పార్టీ ఖాతాలోకి వెళ్లనున్నాయి.

# సంక్రాంతి రద్దీ పేరుతో ట్రావెల్స్ బస్సుల్లో ఛార్జీలు పెంచారా.. వెంటనే ఇలా చేయండి, ఈ నంబర్ తీసుకోండి

అమరావతి :సంక్రాంతి రద్దీని అడ్డం పెట్టుకుని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నాయని రవాణాశాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా హెచ్చరించారు. ఆర్టీసీ ఛార్జీల కంటే 50% మించి వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. యాప్‌ల ద్వారా టికెట్ ధరలను పర్యవేక్షిస్తామని, అధిక ధరలు వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని రవాణాశాఖ అధికారులు తెలిపారు.ఏపీలో సంక్రాంతి సందడి కనిపిస్తోంది.. జనాలు సొంత ఊళ్లకు వెళ్లేందుకు క్యూ కట్టారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లు రద్దీగా కనిపిస్తున్నాయి. అయితే చివరి నిమిషంలో కొందరు, టికెట్లు దొరక్క మరికొందరు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో టికెట్లు బుక్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలు టికెట్ ధరలు అమాంతం పెంచేశాయి. ఈ క్రమంలో ఆ అదనపు ఛార్జీలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీని ఛాన్స్‌గా తీసుకుని ప్రైవేట్ బస్సుల యజమానులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రవాణాశాఖ కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా హెచ్చరించారు. ఆర్టీసీ ఛార్జీల కంటే ప్రైవేటు బస్సులు గరిష్ఠంగా 50% వరకు మాత్రమే అదనంగా వసూలు చేయాలని, అంతకు మించి వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అన్ని జిల్లాల్లో రవాణాశాఖ అధికారులు ఈ నిబంధనలను పర్యవేక్షిస్తారని.. ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలు అభి బస్, రెడ్ బస్ వంటి యాప్‌ల ద్వారా వసూలు చేస్తున్న టికెట్ ధరలను కూడా రవాణాశాఖ పర్యవేక్షిస్తోందని సిన్హా అన్నారు. ఒకవేళ ఎవరైనా అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో రవాణాశాఖ హెల్ప్‌లైన్



నంబరు 9281607001ను తప్పనిసరిగా ప్రదర్శించాలని బస్సు యజమానులను ఆదేశించామన్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యాజమాన్యాలు ఈ విషయాలను గమనించి నిబంధనల మేర నడుచుకోవాలని సూచిస్తున్నారు.ఇదిలా ఉంటే.. ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలు సంక్రాంతి రద్దీని క్యాష్ చేసుకుంటున్నాయి. టికెట్ ధరలు అమాంతం పెంచేశాయి. హైదరాబాద్ నుంచి విజయవాడకు రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారు. అంతేకాదు చెన్నై, బెంగళూరు నుంచి ఏపీకి కూడా టికెట్ ధరలు భారీగా పెంచారు. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది.. ట్రావెల్స్ యాజమాన్యాలకు వార్నింగ్ ఇచ్చింది.

# ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త.. హైకోర్టులో ఊరట, కీలక ఆదేశాలు.. లైన్ క్లియర్




అమరావతి :వైద్య కారణాలతో ఆర్టీసీ నుంచి బయటకు వచ్చిన డ్రైవర్లు, ఇతర ఉద్యోగులకు ఏపీ హైకోర్టు ఊరటనిచ్చింది. ప్రత్యామ్నాయ ఉద్యోగం లేదా నగదు పరిహారంపై ఎనిమిది వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. పెండింగ్‌లో ఉన్న అదనపు పరిహారం రిక్వెస్ట్‌లను మూడు నెలల్లో, ప్రత్యామ్నాయ ఉద్యోగ వినతులను ఆరు నెలల్లో పరిష్కరించాలని సూచించింది. ఏపీ హైకోర్టు తీర్పుతో ఉద్యోగులకు కొంత ఊరట లభించింది.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు తీపికబురు చెప్పింది. వైద్య కారణాలతో ఆర్టీసీ నుంచి పదవీవిరమణ చేసిన డ్రైవర్లు, ఇతర ఉద్యోగులకు హైకోర్టు ఊరటనిచ్చింది. డిసెంబర్ 26న రవాణాశాఖ జారీచేసిన జీవో 58 ప్రకారం.. ఎనిమిది వారాల్లో వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగం కావాలా లేక నగదు పరిహారం కావాలా అనేది ప్రభుత్వానికి తెలియజేయాలని హైకోర్టు ఆదేశించింది. అదనపు నగదు పరిహారం కోసం వచ్చిన రిక్వెస్ట్‌లను మూడు నెలల్లో పరిష్కరించాలంది. ప్రత్యామ్నాయ ఉద్యోగం కోరుకునే వారికి కూడా ఖాళీలు ఉంటే, ఆరు నెలల్లోగా వారి వినతులను పరిశీలించాలని కోర్టు తెలిపింది. ఈ మొత్తం ప్రక్రియను రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి పర్యవేక్షిస్తారు. ఆయన ఈ ఆదేశాలను అమలు చేయాల్సి ఉంటుంది. హైకోర్టు ఇచ్చిన తీర్పుతో ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట లభించింది.ఆర్టీసీ నుంచి అంధత్వం వంటి ఆరోగ్య సమస్యల కారణంగాపదవీ విరమణ చేసిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు తమను బలవంతంగా తొలగించారని హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తమకు అంధత్వం వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, వాటి కారణంగా ఉద్యోగం చేయలేకపోతున్నామని, అయితే తమను బలవంతంగా పదవీ విరమణ చేయించారని కొందరు ఆరోపించారు. ఈ పిటిషన్లను విచారించిన న్యాయమూర్తి, ఆర్టీసీ ఎండీకి ఆదేశాలు జారీ చేశారు. వైద్య కారణాల వల్ల ఉద్యోగం నుంచి తప్పుకున్న లేదా పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, ప్రత్యామ్నాయ ఉద్యోగం లేదా పరిహారం కోరుతూ ఎన్ని వినతులు పెండింగ్‌లో ఉన్నాయో తెలియజేయాలని ఎండీని కోర్టు కోరింది. దీనికి స్పందిస్తూ, ఎండీ సమర్పించిన వివరాల ప్రకారం, మొత్తం 682 మంది ఇలాంటి దరఖాస్తులు చేసుకున్నారని.. అయితే వాటిలో 503 దరఖాస్తులు ఇంకా పరిశీలన దశలోనే ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి, ఆర్టీసీ ఉద్యోగులకు అదనపు నగదు పరిహారం లేదా ప్రత్యామ్నాయ ఉద్యోగం కల్పించే అంశంపై ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు. వైద్య కారణాలతో పదవీవిరమణ చేసిన వారికి 2020 జనవరి 1 నుంచి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పిస్తున్నామని, అదనపు నగదు పరిహారం చెల్లింపు విధానాన్ని పునరుద్ధరిస్తూ జీవో 58 జారీ చేశామని వివరించారు. '2020 జనవరి 1 నుంచి వైద్య కారణాలతో ఉద్యోగ విరమణ చేసిన వారికి కండక్టర్, రికార్డు అన్వేషకుడు, అసిస్టెంట్ మెకానిక్/శ్రామిక్ వంటి పోస్టులను ప్రత్యామ్నాయంగా అందిస్తున్నాము' అన్నారు. మొత్తం మీద ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ఏపీ హైకోర్టులో ఊరట దక్కింది. ఈ మేరకు ఏపీ హైకోర్టు న్యాయమూర్తి కీలకమైన ఆదేశాలు జారీ చేశారు.

# 10 నెలల చిన్నారి ఏ పాపం చేసిందమ్మా ఇలా చేశావ్.. మూడు తరాల కుటుంబంలో తీరని శోకం..

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్‌లో కుటుంబ కలహాలు ఒక పచ్చని సంసారంలో చిచ్చుపెట్టాయి. చార్టెడ్ అకౌంటెంట్ యశ్వంత్ రెడ్డి భార్య సుష్మ (27), తన పది నెలల కుమారుడు యశ్వవర్ధన్ రెడ్డికి విషమిచ్చి.. ఆపై తాను ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇంటికి వచ్చిన తల్లి లలిత, తన కళ్ల ముందే కూతురు, మనుమడు శవాలుగా పడి ఉండటం చూసి తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం మూడు తరాల కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది.కుటుంబ కలహాలు పచ్చని సంసారంలో ఎంతటి కార్చిచ్చును రగిలిస్తాయో చెప్పడానికి రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్‌లో జరిగిన ఈ ఘటనే నిదర్శనం. క్షణికావేశంలో ఒక తల్లి తీసుకున్న నిర్ణయం.. పది నెలల పసికందు ప్రాణాలను బలిగొనడమే కాకుండా.. ఆ వంశంలో మూడు తరాల వారిని కోలుకోలేని దెబ్బ తీసింది. మనసును కలచివేసే ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మీర్‌పేట్‌కు చెందిన సుష్మ(27)కు నాలుగేళ్ల క్రితం యశ్వంత్ రెడ్డి అనే చార్టెడ్ అకౌంటెంట్‌తో వివాహమైంది. వీరికి పది నెలల కుమారుడు యశ్వవర్ధన్ రెడ్డి ఉన్నాడు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో సుష్మ తీవ్ర మానసిక ఒత్తిడికి గురైంది. ఈ క్రమంలోనే జనవరి 8న ఆమె తల్లి లలిత(44) ఒక వేడుక కోసం షాపింగ్ చేయడానికి కూతురు ఇంటికి వచ్చింది.తల్లి ఇంట్లోనే ఉన్నప్పటికీ.. మనస్తాపంతో ఉన్న సుష్మ మరో గదిలోకి వెళ్లి తన పది నెలల కొడుకుకు విషం ఇచ్చింది. పసిబిడ్డ ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయాక.. తాను కూడా ఉరివేసుకుని ప్రాణాలు వదిలింది. రాత్రి 9:30 గంటల సమయంలో భర్త ఇంటికి వచ్చి తలుపులు పగలగొట్టి చూడగా.. భార్యాబిడ్డలు విగతజీవులుగా కనిపించారు. తన కళ్ల ముందే కూతురు, మనుమడు శవాలుగా పడి ఉండటం చూసి తల్లి లలిత తట్టుకోలేకపోయింది. కూతురిని కాపాడుకోలేకపోయానన్న బాధతో ఆమె కూడా అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన పోలీసులు వెంటనే ఆమెను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది.భార్యాభర్తల మధ్య గొడవలు ఉండవచ్చు.. కానీ లోకం తెలియని పసిబిడ్డకు విషం ఇవ్వడం అత్యంత హృదయ విదారకమైన చర్య. ఇలాంటి ఘటనలు సమాజంలో పెరుగుతున్న అసహనాన్ని సూచిస్తున్నాయి. గొడవల మధ్య ఆ పసిప్రాణం ఏం చేసిందంటూ చుట్టుపక్కల వాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఒత్తిడిలో ఉన్నప్పుడు తల్లిదండ్రులు లేదా బంధువులు దగ్గరున్నా.. మనసు విప్పి మాట్లాడుకోకపోవడం వల్ల ఇలాంటి అనర్థాలు జరుగుతున్నాయి.

## జగన్ బెంగళూరు మకాం సీక్రెట్ అదేనా ?

**సూపర్ రిచ్ క్లబ్ లో- యనమల షాకింగ్..!**



అమరావతి :ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరచుగా బెంగళూరు నివాసంలోనే మకాం వేస్తుండటంపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఇవాళ షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్ తాడేపల్లి కంటే బెంగళూరులోనే ఎందుకు మకాం వేస్తున్నారో ఆయన ఇవాళ బయటపెట్టారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు కూడా ఆయన ఇలాగే చేసేవారని యనమల తెలిపారు. అందుకే ఇప్పుడు దీనిపై అనుమానాలు వస్తున్నాయన్నారు.బెంగళూరులోనే జగన్ మకాం వేయడంపై అనేక అనుమానాలు వస్తున్నాయని యనమల రామకృష్ణుడు తెలిపారు. తన అవినీతి సంపదను జగన్ బెంగళూరు ప్యాలెస్ కు తరలించారన్నారు. బెంగళూరు జగన్ జన్మస్థలం కాదని, సొంత నియోజకవర్గం కానే కాదని గుర్తుచేశారు. జగన్ పార్టీ కేంద్ర కార్యాలయం కూడా కాదని, కనీసం హైదరాబాద్ లోటస్ పాండ్ నివాసం కాదన్నారు. అలాంటప్పుడు జగన్ బెంగళూరు యలహంక ప్యాలెస్ లో ఎందుకు మకాం వేస్తున్నారని ప్రశ్నించారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కూడా జగన్ బెంగళూరు కేంద్రంగానే అనేక కుట్రలకు తెర లేపారన్నారు నాడు వైఎస్ హయాంలో బెంగళూరు ప్యాలెస్ కేంద్రంగానే అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డాడన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇలా అవినీతి కార్యకలాపాలకు పాల్పడడం వల్లే జగన్ ఆస్తులు అమాంతం పెరిగిపోయాయన్నారు. ఏడీఆర్ తాజా రిపోర్ట్ ప్రకారం జగన్ సహా వివిధ వైసీపీ కీలక నేతల ఆస్తులు ఉన్నట్టుండి 600 శాతం మేర పెరిగాయన్నారు. అవినీతి కారణంగానే ఆస్తులు అమాంతం పెరిగిపోయాయన్నారు. జగన్, వైసీపీ నేతలు నియో రిచ్ క్లబ్ నుంచి వరల్డ్ సూపర్ రిచ్ క్లబ్ లో చేరుతున్నారన్నారు. ఐదేళ్ల కాలంలో పోగేసిన అవినీతి సంపదతోనే జగన్ సహా వివిధ కీలక నేతల ఆస్తులు 600 శాతం మేర పెరిగాయని తెలిపారు. బడుగులను అణగదొక్కుతూ.. ప్రజాస్వామ్యాన్ని కలుషితం చేస్తున్నారని యనమల ఆరోపించారు. జగతి పబ్లికేషన్స్, భారతీ సిమెంట్స్ వంటివి జగన్ అవినీతి పుత్రికలే అన్నారు.

## సంక్రాంతి ప్రయాణం.. విజయవాడ హైవేపై వెళ్తున్నారా? ట్రాఫిక్ తప్పించుకునే 'షార్ట్ కట్' రూట్లు ఇవే..!



హైదరాబాద్: సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాల రద్దీ నెలకొంది. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పించుకోవడానికి పోలీసులు నాగార్జునసాగర్ హైవే, భువనగిరి-రామన్నపేట-చిట్యాల మార్గం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. ప్రయాణికులు ట్రాఫిక్ ఫ్రీ జర్నీ కోసం ఈ మార్గాల్లో ప్రయాణించాలన్నారు తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి వచ్చేసింది. భాగ్యనగరవాసులు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు సిద్ధమవుతుండటంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసిపోతోంది. సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు గంటలో చేరుకోవచ్చు, కానీ గత అనుభవాలు భయపెడుతున్నాయి. నిరుడు భోగి ముందు రోజు ఇదే ప్రయాణానికి 3 నుంచి 4 గంటల సమయం పట్టింది. ఈ ఏడాది కూడా శనివారం నుంచి సెలవులు ప్రారంభం కానుండటంతో రద్దీ ఊహించని స్థాయిలో పెరగనుంది. విజయవాడ హైవేపై ప్రస్తుతం అండర్‌పాస్ వంతెనలు, సర్వీసు రోడ్డు పనులు జరుగుతున్నాయి. దీనికి తోడు పంతంగి టోల్‌ప్లాజా వద్ద వేల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయే అవకాశం ఉంది. ఈ ఇబ్బందుల నుంచి తప్పించుకోవడానికి పోలీసులు కొన్ని షార్ట్ కట్ మార్గాలు సూచించారు.హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు సాధారణంగా నార్కట్‌పల్లి మీదుగా వెళ్తుంటారు. అయితే హయత్‌నగర్, చౌటుప్పల్ రద్దీని తప్పించుకోవడానికి నాగార్జునసాగర్ హైవే ఉత్తమం. ఓఆర్ఆర్ మీదుగా వెళ్లేవారు బొంగుళూరు ఎగ్జిట్ తీసుకొని నాగార్జునసాగర్ రోడ్డులోకి ప్రవేశించవచ్చు. దూరం కొంచెం పెరిగినా, ట్రాఫిక్ లేకుండా సాఫీగా వెళ్ళవచ్చు. విజయవాడ లేదా ఖమ్మం వెళ్లేవారు చౌటుప్పల్ రద్దీలో చిక్కుకోకుండా ఉండాలంటే భువనగిరి - రామన్నపేట - చిట్యాల మార్గాన్ని ఎంచుకోవచ్చు. చిట్యాల వద్ద తిరిగి హైవేలోకి ప్రవేశించవచ్చు. నార్కట్‌పల్లి దాటిన తర్వాత ట్రాఫిక్ ఇబ్బందులు తక్కువగా ఉంటాయి. భువనగిరి వైపు ప్రయాణంచేవారు సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్ మీదుగా నేరుగా భువనగిరి వెళ్లొచ్చు. లేదా ఓఆర్ఆర్ నుంచి ఘట్‌కేసర్ ఎగ్జిట్ తీసుకొని వరంగల్ హైవే ద్వారా భువనగిరికి చేరుకోవచ్చు. ప్రతి ఆదివారం చౌటుప్పల్‌లో స్థానిక సంత జరుగుతుంది. పండుగ రద్దీకి తోడు సంత వాహనాలు కూడా తోడైతే ట్రాఫిక్ స్తంభించిపోయే ప్రమాదం ఉంది. అందుకే ప్రయాణికులు ఆదివారం ఈ మార్గంలో ప్రయాణాన్ని వాయిదా వేసుకోవడం లేదా ప్రత్యామ్నాయ దారుల్లో వెళ్లడం క్షమం.శుక్రవారం సాయంత్రం నుంచే హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు చౌటుప్పల్ పట్టణంలోని నారాయణపురం రోడ్డును మూసివేశారు. టోల్‌ప్లాజాల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, డ్రోన్ల ద్వారా ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్నారు. గమ్యస్థానాలకు త్వరగా చేరాలనే ఆత్రుతలో నిబంధనలు ఉల్లంఘించకుండా, ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకుని సంక్రాంతి ప్రయాణాన్ని సుఖమయం చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

## నిరుద్యోగులకు విజయ డెయిరీ బంపర్ ఆఫర్.. 400 కొత్త పార్లర్లు, నెలకు రూ.50 వేల వరకు ఆదాయం




హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా 400 కొత్త విజయ డెయిరీ పార్లర్లను ప్రారంభించాలని తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య నిర్ణయించింది. . నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా.. కేవలం 25 వేల సెక్యూరిటీ డిపాజిట్‌తో ఈ అవకాశాన్ని అందిస్తోంది. పెట్టుబడి తక్కువ, ఆదాయం ఎక్కువగా ఉంటుందని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య తన వ్యాపారాన్ని భారీగా విస్తరించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో కొత్తగా 400 విజయ డెయిరీ పార్లర్లను ప్రారంభించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 200 పార్లర్లు కొనసాగుతుండగా.. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా వీటి సంఖ్యను పెంచాలని సమాఖ్య నిర్ణయించింది. ఈ విస్తరణ ప్రక్రియ ద్వారా నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున స్వయం ఉపాధి కల్పించాలని అధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే హైదరాబాద్‌లోని కీలక ప్రాంతాలైన ఎన్టీయార్ గార్డెన్స్, లుంబినీ పార్క్, సికింద్రాబాద్, ఈఎస్ఐ, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్‌ల వద్ద కొత్త పార్లర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు.రాష్ట్రంలోని హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, సిద్దిపేట వంటి జిల్లాల్లో ఈ పార్లర్లను ఏర్పాటు చేయనున్నారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో సొంతంగా లేదా అద్దె ప్రాతిపదికన స్థలం కలిగి ఉండి అవసరమైన మౌలిక వసతులను సమకూర్చుకోగలిగే వారికి ప్రాధాన్యత ఇస్తారు. ఈ పార్లర్ ఏర్పాటు చేయాలనుకునే వారు కేవలం రూ. 25 వేల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లిస్తే సరిపోతుందని సమాఖ్య ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి ఏడాది కాలంలో ఈ 400 పార్లర్లను మంజూరు చేయనున్నట్లు వారు వెల్లడించారు.పెట్టుబడి, ఆదాయం విషయానికి వస్తే, ప్రభుత్వ గుర్తింపు పొందిన విజయ బ్రాండ్ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి ఆదరణ ఉండటం వల్ల విక్రయదారులకు రిస్క్ తక్కువగా ఉంటుంది. పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, వివిధ రకాల స్వీట్ల విక్రయాలపై ఆకర్షణీయమైన కమిషన్ లభిస్తుంది. షాపు అడ్వాన్స్, ఇంటీరియర్, రిఫ్రిజిరేటర్ల కోసం సుమారు రూ. 2 నుంచి 5 లక్షల వరకు ప్రాథమిక పెట్టుబడి అవసరం కావచ్చు. పార్లర్ ఉండే ప్రాంతం, అమ్మకాలను బట్టి నెలకు కనీసం రూ. 30 వేల నుంచి రూ. 50 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది. స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలనుకునే వారికి ఇది ఒక గొప్ప అవకాశమని డెయిరీ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

## వైసీపీ నుంచి కూటమి ఖాతాలోకి మరో మూడు రాజ్యసభ సీట్లు, ముహూర్తం ఫిక్స్..!



అమరావతి :ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కూటమి - వైసీపీ మధ్య కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లో వైసీపీ నుంచి పెద్ద సంఖ్య లో నేతలు కూటమి పార్టీల్లో చేరారు. ఇప్పుడు చేరికలు నిలిచిపోయాయి. కాగా.. కూటమి పైన ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని జగన్ పదే పదే చెబుతున్నారు. జగన్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని కూటమి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో మరో మూడు వైసీపీ రాజ్యసభ స్థానాలు కూటమి ఖాతాలోకి వెళ్లనున్నాయి. ఇందుకు ముహూర్తం ఖరారైంది.ఏపీలో కూటమికి రాజ్యసభ సభ్యుల సంఖ్య పెరగనుంది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేసారు. అందులో విజయ సాయిరెడ్డి రాజకీయాలకు ప్రస్తుతం దూరంగా ఉన్నారు. అదే విధంగా బీదా మస్తానరావు, మోపిదేవి వెంటక రమణ టీడీపీలో చేరగా.. ఆర్ క్రిష్ణయ్య బీజేపీ కండువా కప్పుకున్నారు. దీంతో.. ప్రస్తుతం పెద్దల సభలో వైసీపీ బలం 7కి పడిపోయింది.కాగా, మరో ముగ్గురు వైసీపీ సభ్యుల స్థానాలు కూటమి ఖాతా లో చేరనున్నాయి. 73 మంది రాజ్యసభ ఎంపీలు ఈ ఏడాది పదవీ విరమణ చేసి మాజీలు కానున్నారు. ఏపీ నుంచి వైసీపీ సభ్యులుగా ఉన్న అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ సత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ తో పాటుగా అలాగే టీడీపీ నుంచి సానా సతీశ్ రిటైర్ అవుతున్నారు. ఈ ఏడాది జూన్ 21న ఈ నలుగురు పదవీ విరమణ చేయనున్నారు.ఈ మేరకు తాజాగా రాజ్యసభ సచివాలయం బులెటిన్ విడుదల చేసింది. కాగా.. టీడీపీ నుంచి రైటర్ అవుతున్న సానా సతీశ్ కు తిరిగి రెన్యువల్ దక్కుతుందా లేదా అనేది సందేహంగా కనిపిస్తోంది. వైసీపీ నుంచి ఖాళీ అయ్యే మూడు స్థానాలు.. అసెంబ్లీలో కూటమికి పూర్తి స్థాయిలో బలం ఉండటంతో వారికే ఈ మూడు స్థానాలు దక్కనున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం నుంచి రాజ్యసభ స్థానాల విషయంలో బీజేపీ మెజార్టీ వాటా తీసుకుంటోంది.జనసేనకు ఇప్పటి వరకు ఒక్క సీటు కూడా పెద్దల సభలో లేదు. దీంతో.. ఇప్పుడు ఖాళీ అయ్యే నాలుగు రాజ్యసభ స్థానాల్లో రెండు టీడీపీ, బీజేపీ - జనసేన చెరొకటి తీసుకునే అవకాశం ఉందని పార్టీ నేతల సమాచారం. జనసేన నుంచి ఒక సినీ ప్రముఖుడికి అవకాశం ఇస్తారని చెబుతున్నారు. అదే విధంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త సైతం పవన్ పార్టీ నుంచి రాజ్యసభకు వెళ్లేందుకు ఇప్పటి కే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో.. జూన్ నుంచి వైసీపీకి లోక్ సభలో నలుగురు.. రాజ్యసభలో నలుగురు మాత్రమే ఎంపీలుగా కొనసాగనున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా.. ఒక్కొక్కరికి రూ.1.02 కోట్లు, రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుభవార్త తెలిపారు. రాష్ట్రంలోని 5.14 లక్షల మంది శాశ్వత ఉద్యోగులకు రూ. 1.02 కోట్ల విలువైన ఉచిత ప్రమాద బీమా పథకాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. ఈ పథకం ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షమం కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఒక భారీ ఊరటనిచ్చే ప్రకటన చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న సుమారు 5.14 లక్షల మంది శాశ్వత (పర్మినెంట్) ఉద్యోగులందరికీ రూ. 1.02 కోట్ల విలువైన ఉచిత ప్రమాద బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన సందర్భంగా స్పష్టం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా.. ఈ బీమా పథకాన్ని క్షత్రస్థాయిలో అమలు చేయడానికి రాష్ట్రంలోని ప్రముఖ బ్యాంకింగ్ సంస్థలతో ప్రభుత్వం ఇప్పటికే లోతైన సంప్రదింపులు జరిపిందని ఆయన వివరించారు.రాష్ట్రం ఎదుర్కొంటున్న అనేక ఆర్థిక సవాళ్లు, ఇబ్బందుల ఉన్నప్పటికీ, ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను సైతం తాము అధికారంలోకి వచ్చాక ప్రతినెలా క్రమం తప్పకుండా విడుదల చేస్తూ వస్తున్నామని భట్టి విక్రమార్క గుర్తు చేశారు. జీతాల చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించడంతో పాటు, ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు, ఇతర అలవెన్సులను ఎప్పటికప్పుడు సర్దుబాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ బీమా పథకం ద్వారా విధి నిర్వహణలో లేదా ఇతర ప్రమాదాల్లో దురదృష్టవశాత్తూ ఉద్యోగి ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం వీధిన పడకుండా ఉండాలనేదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే రాష్ట్రంలోని కీలక రంగాల్లో పనిచేస్తున్న సింగరేణి, విద్యుత్ సంస్థల ఉద్యోగులకు ఈ తరహా కోటి రూపాయల బీమా రక్షణ కవచం అమలవుతోందని డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు. సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న 38 వేల మంది రెగ్యులర్ కార్మికులతో పాటు, విద్యుత్ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న 71,387 మంది ఉద్యోగులకు ఇప్పటికే ఈ ప్రయోజనం అందుతోంది. వారి మాదిరిగానే సాధారణ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న 5.14 లక్షల మంది ఉద్యోగులకు కూడా రూ. 1.02 కోట్ల ప్రమాద బీమాను త్వరలోనే ప్రారంభించనున్నారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు సామాజిక భద్రత చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ఈ బీమా పథకం అమలు కోసం బ్యాంకులు ప్రత్యేకమైన శాలరీ ప్యాకేజీ ఖాతాలను నిర్వహించనున్నాయి. సాధారణంగా ఉద్యోగి జీతం ఏ బ్యాంకులో అయితే జమ అవుతుందో, ఆ బ్యాంకుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుని, ఎటువంటి ప్రీమియం భారం ఉద్యోగిపై పడకుండానే ఈ బీమా సౌకర్యాన్ని కల్పిస్తుంది. ఈ పథకంలో భాగంగా ప్రమాదవశాత్తూ మరణిస్తేనే కాకుండా.. శాశ్వత అంగవైకల్యం సంభవించినప్పుడు కూడా క్లెయిమ్ పొందే అవకాశం ఉంటుంది. త్వరలోనే దీనికి సంబంధించిన విధివిధానాలను విడుదల చేస్తామని.. అతి త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామని భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తం చేశారు.

# Crushed by Celebration: A mirror to our misplaced priorities

At a time when our society is overwhelmed by daily concerns, chaos, and confusion, the Chinnaswamy Stadium tragedy — like so many heartbreaking incidents before it — will soon fade into oblivion. As always, we will return to our routines, and the media will quickly move on to newer topics of debate and distraction. What will remain in the cricketing records, however, is Royal Challengers Bengaluru's (RCB's) long-awaited and well-deserved Indian Premier League (IPL) triumph.A sobering truth: over 300,000 fans surged into a stadium built for only 35,000, leading to a deadly stampede caused by overcrowding and mismanagement. Eleven young lives were lost — most of them in their twenties — and more than 75 others were injured. In response, each grieving family was offered Rs 15 lakh in compensation: Rs 5 lakh from RCB and the Karnataka State Cricket Association, and Rs 10 lakh from the state Government.This compensation comes against the backdrop of the IPL's staggering growth — its top 10 franchises reportedly doubled their combined revenue to Rs 6,797 crore in FY24, up from Rs 3,082 crore the previous year. Stampede deaths are, tragically, not uncommon in our country — most often witnessed at religious gatherings.Each such incident reveals how desperately we lose ourselves in life's lesser priorities. The recent tragedy at the Bengaluru stadium is no different. A catastrophe born of misplaced priorities should shake us to the core. But will it? In truth, many of us understand that a life anchored in meaningful goals offers deeper fulfilment.Yet, in the end, it all comes down to priorities: spectacle over substance, fleeting euphoria over value-driven living, short-term gains over long-term vision, and emotional manipulation over true societal upliftment. The culture of our land was once shaped by unquestioning obeisance to royalty — often at the expense of individuality.Though those days are long past, a significant section of our population continues to indulge in hero worship.his tendency plays out vividly across the three most popular arenas of public life: cricket, cinema, and — most of all — politics, the ultimate theatre of showmanship and hypocrisy. Ironically, these very spectacles distract us from what truly matters.They push us to devote our time and energy to lesser priorities, drawing us into emotional pageantry while the real work of nation-building remains neglected. Broadly speaking, human beings long for celebration. We seek joy, purpose, and collective euphoria to escape the monotony and burdens of everyday life. This longing is deeply human. That is why we have created rituals of celebration — festivals, ceremonies, and, in contemporary times, grand spectacles like the IPL. Given all this, should we not pause and ask: What is it that we so eagerly celebrate — and what, in truth, does it cost us? We might say there are two kinds of celebrations. The first is born of genuine effort — where sweat, discipline and dedication converge to yield success.A team's triumph, for instance, is the result of unwavering commitment, strategic planning, and relentless training. The second is what we call "substitute celebration" — a momentary euphoria borrowed from someone else's achievement. It is a mass-manufactured high, served on a platter, requiring nothing from us but our presence and our frenzy.

This is where the tragedy lies.

The massive crowd that descended upon the stadium contributed nothing to RCB's 18-year-long struggle. They were mere supporters — spectators with no real stake, only a desire to bask in borrowed glory. Their connection was purely geographical. Their thrill comes without toil; their applause, without a trace of personal achievement. While the nation's gaze remained fixed on RCB's celebrations, a moment quieter in spectacle yet far more significant — and deserving of national acclaim — unfolded in Karnataka around the same time.

In a landmark moment for Indian literature, Kannada author Banu Mushtaq received the 2025 International Booker Prize for Heart Lamp, a luminous collection of short stories written in the language of her roots. But where was the mass euphoria? The public frenzy? No rallies. Not even a ripple of excitement compared to the deafening jubilation over the IPL.The recognition was confined to a quiet state Government felicitation, accompanied by a modest cash award of Rs 10 lakh each to the author and her translator, Deepa Bhasthi.This striking difference reveals a deeper, more troubling truth: we are being conditioned to applaud spectacles that bear little relevance to our lives while ignoring achievements that hold the power to genuinely transform society.This is not to diminish — even remotely — RCB's well-earned achieve-

# NITI Aayog's Push for Genetically Modified Imports Sparks Outrage

NITI Aayog's recommendation to allow genetically modified (GM) agricultural imports under the proposed India-US trade agreement has sparked strong opposition from farmer organisations. This could undermine India's food security and erode the country's agricultural sovereigntyA few days ago, in a working paper, NITI Aayog recommended, to the Indian Government that the import of genetically modified (GM) agricultural products should be allowed in the currently proposed India-US trade agreement. In this, NITI Aayog has also specifically mentioned crops like maize and soybean. It has also been suggested in the working paper that the Government should also offer opening of the import of those agricultural products also, which are either not produced in India or their production is so low that their import will not have any significant impact on the farmers. In this regard, the working paper gives examples of rice, black pepper, soybean oil, shrimp, tea, coffee, dairy products, poultry, apples, almonds, pistachio etc., whose import has been recommended to be opened.After the recommendations by NITI Aayog in this working paper, there have been strong reactions from the farmer organisations including the Bharatiya Kisan Sangh (BKS) and in this regard, NITI Aayog has been vehemently criticised and it has been said that these suggestions are against the interests of the country in general and farmers in particular. For example, the BKS has said that these suggestions are against the interests of the country and the farmers. The BKS also says that NITI Aayog has kneeled before the US, which is not a happy sign.On the other hand, there is also news that the trade talks between India and America have come to a halt because the Government is not ready to concede the US demand for opening markets for the USA's GM and other agricultural products. In such a situation, this working paper of NITI Aayog is not able to acknowledge the position of the Government. This may also be interpreted that Niti Ayog is trying to impact the anti-GM position of the Government. Both these situations are not good for the country. Previously Also NITI Aayog had Supported GM. This is not the first time that NITI Aayog has advocated GM crops. Earlier also, Aayog, under the vice-chairmanship of Prof Arvind Panagariya, also had released a report in favour of GM crops. At that time too, there was strong opposition to the same.There has been opposition to GM crops in the country for a long time. Proponents of GM have constantly been making efforts in favour of GM. However, due to strong opposition to GM and its solid arguments, GM supporters could not succeed. There are many reasons for their opposition:The first reason is that most GM crops are herbicide tolerant. That is, when these crops are grown, all the surrounding herbs can be destroyed by using designated herbicides and GM crops are not affected. The International Agency for Research on Cancer (IARC) has classified glyphosate as "probably carcinogenic to humans". It is worth noting that when these herbicides are used during the production of GM crops, some of their residues remain in those agricultural products and soil, which can cause cancer. Statistics show that in the USA, there are 350 cancer patients per lakh of the population, whereas in India this figure is 100 per lakh. One reason for this is also the excessive use of herbicides in GM crops in the USA.Although the use and import of GM food products are prohibited in India, due to the shortage of edible oils, the import of edible oils from the US and other countries has been increasing for some time, out of which some amount of GM edible oils is also being imported unknowingly. The Government of India has also accepted this earlier. Due to this, the incidence of cancer in India is continuously increasing. Where there were only 8 lakh cancer patients in 2000, by the year 2024 their number has reached 15 lakh. Consumption of GM edible oils could also be one of the reasons for the same.The second reason for the opposition to the import of GM crops is that the production and import of GM crops are not



legally allowed in the country, as per the law of the land. In international trade, no dispute can be raised by other partner countries in this regard, while respecting our rules. Under the WTO rules, every country has the right to ban goods coming from other countries given its right to protect the health of its citizens.As per international rules, it is possible to stop GM products coming from the US from entering the country.Since Indian farmers are already suffering financial losses due lack of remunerative prices for their produce, if cheap GM products are allowed to be imported, our farmers will suffer, and in such a situation, if farmers stop practising agriculture, the food security of the country itself may be in danger.Thirdly, the sale of GM products is not possible under the food safety rules framed by the Food Security and Standards Authority of India (FSSAI), which mandates that food products cannot have more than a threshold limit of GM ingredients. In such a situation, after allowing the import of GM products into the country, they will become part of the food chain in India, which will not only circumvent the rules of the country but will also pose a threat to the health of the citizens.Apart from the above reasons, a fourth reason, which goes against the import of GM products in the country, is that the GM products whose import has been recommended by the NITI Aayog are generally not actually consumed by humans in the US.In the US, corn and soya are mostly used either as animal feed or for making ethanol. It is worth noting that in the US, 40 to 50 per cent of GM corn is used as animal feed, 30 to 40 per cent is used in making ethanol and only 10 per cent is used in food processing. Similarly, soya is also mostly used as animal feed. The inclusion of such GM products in the food chain of India is not only harmful to the health of the countrymen but is also an insult to the people of this country.Although GM products are constantly advocated by the people sitting in NITI Aayog, due to the opposition by the farmers and enlightened scientists in the country and due to the lack of judicial permission in this regard, they are not able to succeed. In such a situation, when the trade agreement with America is under negotiations, and the ban on GM food in India can be used as a shield to protect the interests of farmers and dairy, such recommendations by NITI Aayog are indicative of their indifference towards farmers, and the health of the people and the food security of the country.Moreover, we need to realise that India exports nearly 50 billion USD worth of agricultural food products, and a major attraction of Indian food is that it carries a non-GM tag.Moment, GM enters into our food chain, we may lose a major chunk of our export markets, as Middle Eastern countries Europe and many other countries, do not allow the import of GM food products. Perhaps, NITI Aayog fails to factor in this important risk associated with GM imports and production in India.The Government of India should ignore these recommendations of NITI Aayog and should rather use the ban on GM food as an argument in international trade agreements and as a shield in the trade war while protecting the farmers, dairy, food security and public health of the country. It seems that despite the opposition of most of the farming organisations of the country, GM supporters want to allow the import of GM into the country at any cost. We should understand that once the import of GM is allowed in the country, it will pave the path for bringing GMOs into agriculture. We need to be cautious of any such efforts.

# DCM Kalyan Wants Pithapuram As Model City!



The Pithapuram Assembly constituency in Andhra Pradesh has produced the DPT chief minister of the state, Pawan Kalyan, and he is now fully committed to the development of the segment.Kalyan promised the people during the elections that he would transform the Pithapuram constituency into the model constituency in the country.We must honor that promise. A master plan related to this must be prepared within the stipulated period," Deputy Chief Minister Pawan Kalyan directed the officials.Pithapuram must be transformed into a clean and beautiful Pithapuram. I will personally ensure there is no shortage of funds, he stated. Officials must ensure there are no delays in the works. There will be no interference in the performance of duties by officials. No one will trouble the officials.There will be no political interference in governance matters at all, he said. I will be accountable at every step. Officials must act with accountability in administrative matters, he advised. Everyone must work strictly in accordance with the rules, he instructed.Considering the representation of Pawan Kalyan himself, this Pithapuram constituency holds a lot of significance in Andhra Pradesh politics, and now Kalyan appears to be committed to fulfil the same.The fact that Pawan Kalyan has called for increased administrative activities in the constituency is perhaps an indication of the extra effort that will go into the same.

# Films Facing Censor Problem: CM Reacts Directly!



The Tamil film industry is facing a very peculiar and stiff challenge in connection with film censor certification problems. The issue has become so prevalent now that the chief minister Stalin himself had to react on this matter.Tamil Nadu Chief Minister MK Stalin has openly condemned the alleged interference of the Central government in the censor process of the upcoming Tamil film JanaNayagan and also Parashakthi.Reacting sharply to the issue, Stalin accused the BJP led Centre of systematically taking control of key democratic institutions. He stated that after agencies like the Enforcement Directorate and Income Tax Department, the Central Board of Film Certification has also come under the influence of the ruling party at the Centre.Stalin said such actions pose a serious threat to freedom of expression and creative independence. He stressed that cinema is a powerful medium of democratic voice and any attempt to suppress it for political reasons is unacceptable. The Chief Minister made it clear that his party will strongly oppose any form of censorship driven by political vendetta rather than lawful guidelines.The DMK has officially extended its support to the film JanaNayagan and its lead actor Thalapathy Vijay and also Sivakarthikeyan who has a new release in the form of Parashakthi.Party leaders and supporters expressed their anger against what they described as BJP's growing control over institutions that are meant to function independently. The controversy has sparked intense debate across Tamil Nadu, with fans, filmmakers and political observers closely watching the developments.The issue is expected to further intensify political tensions between the DMK and the BJP in the state, especially ahead of upcoming political milestones.

# Sankranthi Madness: Huge Traffic At Hyderabad Highways



It is an established fact that a large section of the Hyderabad state population travels to their home towns and villages in Andhra Pradesh during the Sankranti period. The same trend is being observed again this year, and we have a lot of traffic outflow regarding the same.The Sankranti travel rush has started on the Hyderabad to Vijayawada National Highway as holidays for schools and colleges begin from Saturday.A large number of families are traveling to their native places to celebrate the festival, leading to a steady increase in traffic on this busy road. From early morning, long queues of vehicles have been seen at several points, especially near towns and toll plazas.To manage the situation, police have stepped up traffic control measures in sensitive areas like Choutuppal. As part of this plan, the Narayanapuram Road has been temporarily closed to reduce congestion and avoid traffic jams.At Panthangi toll plaza, all ten tollbooths towards Vijayawada have been opened to allow vehicles to pass quickly. Officials said that the use of FASTag has also helped in reducing waiting time at toll gates and keeping traffic moving smoothly.However, authorities have warned that traffic is likely to remain heavy throughout the weekend as more people are expected to start their journeys. Travelers have been advised to plan their trips carefully, start early if possible, follow traffic rules, and cooperate with police personnel on duty. Patience and caution are strongly recommended to ensure a safe and smooth journey during the festive rush.

# CCTV Footage From Nikhitha's Murder In US!




The recent murder of Telugu origin girl name Nikitha Godishala in the United States has all the attention from the Telugu community. Now a shocking video of the CCTV footage of the murder has arrived on social media and people are disgusted by the same. Shocking CCTV visuals have surfaced in the Nikitha Godishala murder case, offering disturbing insights into the final moments before the young woman was brutally killed in the United States.The footage reportedly shows Nikitha entering an apartment complex in Columbia Maryland on New Year's Eve. This is believed to be the last time she was seen alive. Investigators say the visuals are a crucial breakthrough as they help establish a clear timeline of events leading up to her death. According to officials, Nikitha had gone to meet the prime suspect Arjun Sharma, after which she suddenly went incommunicado. When family members were unable to contact her, they alerted the police, triggering a missing person investigation. Days later, her body was found inside the suspect's apartment, bearing multiple stab wounds, confirming it as a case of murder.The CCTV footage is now being closely examined along with forensic evidence to strengthen the prosecution's case. Police believe the visuals corroborate key aspects of their investigation and help trace the suspect's movements. Arjun Sharma, who allegedly fled the country after the crime, is currently absconding, and efforts are underway to bring him back to face trial. The case has sent shockwaves among the Indian diaspora, with demands growing for swift justice and strict punishment for the accused.

# What A State! 1 Student Coming To India, 25 Going From India!



India is currently witnessing a phenomenal statistic when it comes to international studies amongst the domestic students. India continues to face a striking imbalance in global student mobility, with nearly twenty five Indian students choosing to pursue higher education abroad for every single foreign student arriving in the country to study.This growing trend reflects deeper concerns about the competitiveness and global standing of India's higher education system.A large number of Indian students opt for destinations such as the United States, Canada, the United Kingdom, Australia, and parts of Europe. These countries are seen as offering superior academic infrastructure, advanced research facilities, flexible curricula, and stronger links between education and employment. International degrees are often viewed as providing better career prospects and global recognition, making them attractive despite high tuition fees and living expenses.In contrast, India attracts relatively few international students, largely from neighboring nations or developing regions. Limited international outreach, complex admission processes, lack of globally ranked universities, and insufficient scholarships reduce India's appeal as a study destination. Language barriers and concerns over campus facilities also play a role.This imbalance has major economic implications, as billions of dollars flow out of the country each year in the form of education expenses. More importantly, it highlights the urgent need for reforms. Strengthening research, improving faculty quality, increasing global collaborations, and modernizing campuses are crucial if India aims to emerge as a preferred global education hub rather than a talent exporter.







# డబుల్ హెడర్ మజా: క్రికెట్ ఫ్యాన్స్‌కు పూనకాలే!



ఉమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2026 సీజన్ ఎంతో ఉత్సాహంగా ప్రారంభమైంది. ముంబై ఇండియన్స్ జట్టుపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించిన తర్వాత ఇప్పుడు అందరి దృష్టి సీజన్ లోని మొదటి డబుల్ హెడర్(ఒకే రోజు రెండు మ్యాచ్‌లు)పై ఉంది. జనవరి 10న జరగనున్న ఈ పోరులో ఏ జట్లు తలపడనున్నాయో, లైవ్ స్ట్రీమింగ్ వివరాల గురించి తెలుసుకుందాం.నేడు డబుల్ హెడర్ మ్యాచ్‌లు నవీ ముంబైలోని డీవై పాటిల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరగనున్నాయి. నేటి మొదటి మ్యాచ్ గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్ జట్ల మధ్య మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమవుతుంది. రెండో మ్యాచ్ ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.క్రికెట్ అభిమానులు డబ్ల్యూపీఎల్ 2026 మ్యాచ్‌లను ఈ క్రింది ప్లాట్‌ఫారమ్‌లలో వీక్షించవచ్చు. టీవీలో స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో వివిధ భాషల కామెంటరీతో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.మొబైల్/ఓటీటీలో జియోస్టార్ యాప్‌లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది.మధ్యాహ్నం మ్యాచ్: డీవై పాటిల్ స్టేడియంలో మధ్యాహ్నం జరిగే మ్యాచ్‌లో టాస్ గెలిచిన జట్టు మొదట బ్యాటింగ్ చేయడానికి మొగ్గు చూపవచ్చు. భారీ స్కోరు సాధించి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచడం ఇక్కడ కీలకం కానుంది.సాయంత్రం మ్యాచ్: సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమయ్యే మ్యాచ్‌లో టాస్ గెలిచిన కెప్టెన్ మొదట బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. మొదటి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఓటమిని చవిచూడగా, నేడు జరగబోయే రెండో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఎలా రాణిస్తుందో చూడాలి.

# సెమీస్‌లో చేతులెత్తేసిన తెలుగుతేజం.. కథ ముగిసిందిలా!



మలేషియా ఓపెన 2026 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ క్రీడాకారిణి, మాజీ ప్రపంచ ఛాంపియన్ పీవీ సింధు పోరాటం ముగిసింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్‌లో చైనా క్రీడాకారిణి చేతిలో ఓటమి పాలవ్వడంతో ఈ టోర్నీలో భారత సవాల్ కూడా ముగిసినట్లు అయింది.క్వార్టర్ ఫైనల్లో ప్రత్యర్థి వాకోవర్ ఇవ్వడంతో నేరుగా సెమీస్‌కు చేరిన పీవీ సింధుకు.. సెమీ ఫైనల్లో ప్రపంచ రెండో నంబర్ క్రీడాకారిణి వాంగ్ జీ యీ నుంచి గట్టి పోటీ ఎదురైంది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చైనా క్రీడాకారిణి 21-16, 21-15 తేడాతో సింధుపై విజయం సాధించింది. ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 18వ స్థానంలో ఉన్న సింధు.. టాప్ ర్యాంకర్ వాంగ్‌కు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ విజయాన్ని అందుకోలేకపోయింది.తొలి గేమ్‌లో ఇద్దరు క్రీడాకారిణులు పాయింట్ల కోసం తీవ్రంగా శ్రమించారు. ఒక దశలో స్కోరు 14-14తో సమంగా ఉంది. అయితే కీలక సమయంలో సింధు కొన్ని అనవసర తప్పిదాలు చేయడంతో వాంగ్ ఆధిక్యంలోకి వెళ్లి 21-16తో గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లోనూ సింధు అద్భుత పునరాగమనం చేసింది. ముందుగా వెనుకబడినప్పటికీ పట్టుదలతో ఆడి స్కోరును 13-13 వద్ద సమం చేసింది. కానీ చివరి నిమిషాల్లో వాంగ్ తన దూకుడును ప్రదర్శించి వరుస పాయింట్లు సాధించడంతో సింధుకు ఓటమి తప్పలేదు. పీవీ సింధు నిష్క్రమణతో మలేషియా ఓపెన్‌లో భారత్ ఆశలు గల్లంతయ్యాయి. ఈ విజయంతో వాంగ్ జీ యీ ఫైనల్‌కు దూసుకెళ్లింది.

# ప్రభాస్ ప్లాన్ మారుతుందా? మళ్లీ ఇలాంటి జోనర్‌లో రిస్క్ చేస్తాడా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన లేటెస్ట్ మూవీ ది రాజా సాబ్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా.. ఆడియన్స్ నుంచి మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. ప్రభాస్ నటనకు ఒకవైపు ప్రశంసలు వస్తుండగా, మరోవైపు దర్శకుడు మారుతిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత మంచి ఛాన్స్ ను సరిగ్గా యూజ్ చేసుకోలేదని ఫైర్ అవుతున్నారు.నిజానికి రాజా సాబ్ ప్రభాస్ కెరీర్‌లో ఒక ప్రయోగాత్మక చిత్రం అని చెప్పాలి. ఇప్పటివరకు యాక్షన్, మాస్, పీరియాడిక్, మైథలాజికల్ జోనర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రభాస్.. ఈసారి హారర్ ఫాంటసీ కామెడీ జోనర్ ను ఎంచుకున్నారు. ఇది పూర్తిగా కొత్త ప్రయత్నం కావడంతో అభిమానులతోపాటు సాధారణ ప్రేక్షకుల్లో కూడా ఆసక్తి ఏర్పడింది. ట్రైలర్లు, పాటలు సినిమాపై హైప్‌ను పెంచాయి.అయితే విడుదల తర్వాత సినిమా ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. మూవీలో ప్రభాస్ యాక్టింగ్ కు మంచి మార్కులు పడుతున్నాయి. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, టైమింగ్, కొన్ని సీన్స్ లో కామెడీ టచ్ ఆకట్టుకున్నాయనే అభిప్రాయం వినిపిస్తోంది. కానీ స్టోరీ వీక్ గా ఉండడం, హారర్ అంశాలు సరైన స్థాయిలో వర్క్ అవ్వకపోవడం, కామెడీ ట్రాక్ ఆశించినంత ఎంగేజింగ్ గా లేకపోవడమే మైనస్ అని అంటున్నారు.ముఖ్యంగా దర్శకుడు మారుతి.. తన స్టోరీని మరింత చక్కగా డీల్ చేయాల్సిందని విమర్శలు వస్తున్నాయి. దీంతో ఇప్పుడు వినిపిస్తున్న ప్రశ్న ప్రభాస్ ఇకపై ఇలాంటి జోనర్ లో మళ్లీ నటిస్తాడా? లేక ప్లాన్ మార్చుకుంటాడా? అనేదే. అయితే రాజా సాబ్ రిజల్ట్ ప్రభాస్ కెరీర్ పై పెద్దగా ప్రభావం చూపకపోయినా, జోనర్ ఎంపిక విషయంలో మాత్రం జాగ్రత్తగా వ్యవహరించే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుతం ప్రభాస్ చేతిలో భారీ బడ్జెట్, పాన్ ఇండియా ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిలో ఎక్కువగా యాక్షన్, సైన్స్ ఫిక్షన్, ఎపిక్ కథలే ఉండటం గమనార్హం. అయితే ప్రభాస్ ప్రయోగాలకు భయపడే నటుడు అస్సలు కాదని చెప్పాలి. గతంలోనూ విభిన్న కథలను ఎంచుకుని రిస్క్ చేశారు. దీంతో రాజా సాబ్ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకుని, సరైన కథ, బలమైన స్క్రిప్ట్ ఉంటే ఫ్యూచర్ లో మళ్లీ హారర్ లేదా ఫాంటసీ జోనర్ ను ట్రై చేసే ఛాన్స్ లేదని చెప్పలేం.ఏదేమైనా రాజా సాబ్ మూవీ ప్రభాస్ కు ఒక అనుభవంగా మిగిలినా, ఆయన స్టార్ ఇమేజ్ పై మాత్రం ఎలాంటి ఎఫెక్ట్ పడలేదనే చెప్పాలి. మరి ఫ్యూచర్ లో ప్రభాస్ ఎలాంటి కథలను ఎంచుకుంటారో.. తన సినిమాల జోనర్ విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అనేది వేచి చూడాలి.

# మైత్రితో సల్మాన్ ఖాన్ 'ఫ్యామిలీ మ్యాన్'



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ గత కొన్ని సంవత్సరాలుగా హిట్ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. గత ఏడాది ఆయన నుంచి వచ్చిన సికిందర్ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. దాంతో సల్మాన్ ఖాన్ నుంచి మరో సినిమా ఎప్పుడు వస్తుందా అని, ఆ సినిమా అయినా హిట్ అవుతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సల్మాన్ ఖాన్ హీరోగా ప్రస్తుతం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' అనే సినిమా రూపొందుతున్న విషయం తెల్సిందే. ఆ సినిమాకు సంబంధించిన వార్తలు అంచనాలు పెంచుతున్నాయి. ఈ మధ్య కాలంలో యుద్ద వీరులకు సంబంధించిన సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకుంటున్నాయి. గత ఏడాది వచ్చిన ధురంధర్ సినిమా ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ సినిమా తో సల్మాన్ ఖాన్ ఖచ్చితంగా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటాడు అనే నమ్మకం ప్రతి ఒక్కరిలోనూ కనిపిస్తుంది.సల్మాన్ ఖాన్ ప్రస్తుతం చేస్తున్న బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ సినిమాను అపూర్వ లఖియా రూపొందిస్తున్నాడు. 2020 సంవత్సరంలో జరిగిన గల్వాన్ లోయ ఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా రూపొందబోతుందని మొదటి నుంచి వార్తలు వస్తూనే ఉన్నాయి. టైటిల్ ను బట్టి అది నిజమే అని క్లారిటీ వచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్ 17న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కాబోతుంది. ఇప్పటికే షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా కోసం సల్మాన్ ఖాన్ తుది దశ వర్క్ కోసం మరికొన్ని రోజుల పాటు డేట్లు ఇవ్వాల్సి ఉంది. సల్మాన్ ఖాన్ ఇప్పటికే తన తదుపరి సినిమాకు సంబంధించిన విషయమై చర్చలు జరుపుతున్నాడు. ఈ మధ్య కాలంలో బాలీవుడ్ హీరోలు తమ తదుపరి సినిమాలను వెంట వెంటనే ప్రకటిస్తూ ఒకే సారి రెండు సినిమాలు చేయడం ద్వారా ఏడాదిలో కనీసం ఒకటి లేదా రెండు సినిమాలు అయినా వచ్చే విధంగా కెరీర్ ను ప్లాన్ చేసుకుంటూ ఉన్నాడు.బాలీవుడ్ హీరోల్లో చాలా మంది ఏడాదికి రెండు అన్నట్లుగా సినిమాలు చేస్తూ వస్తున్నారు. సల్మాన్ ఖాన్ వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్నప్పటికీ వరుస సినిమాలు చేస్తూనే ఉన్నాడు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఆయన బాక్సాఫీస్ వద్ద దండయాత్ర కొనసాగిస్తూనే ఉన్నాడు. సల్మాన్ ఖాన్ సక్సెస్ కోసం మరో ప్రయత్నం అన్నట్లుగా ప్రముఖ దర్శక ద్వయం రాజ్ అండ్ డీకేలతో వర్క్ చేసేందుకు రెడీ అవుతున్నాడనే వార్తలు వస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ వచ్చి సూపర్ హిట్ అయింది. అంతే కాకుండా సినిమాలకు కూడా ఈ దర్శక ద్వయం తమవంతు సహకారం అందిస్తూ ఉన్నారు. సల్మాన్ ఖాన్ హీరోగా వీరి దర్శకత్వంలో ఒక రొమాంటిక్ ఎంటర్‌టైనర్ రాబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే స్టోరీ లైన్ రెడీ అయిందని, సల్మాన్ ఖాన్ టీం మెంబర్స్ తో కలిసి రాజ్ అండ్ డీకే లు స్క్రిప్ట్ ను రెడీ చేసే పనిలో ఉన్నారని బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా రూపొందబోతున్న సినిమాను తెలుగు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మించబోతున్నట్లుగా తెలుస్తోంది. గతంలోనే వీరి కాంబోలో సినిమా రావాల్సి ఉన్నా కూడా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చింది. సల్మాన్ ఖాన్‌తో సినిమాను నిర్మించేందుకు గాను మైత్రి మూవీ మేకర్స్ వారు భారీ మొత్తంలో అడ్వాన్స్ ఇవ్వడం జరిగింది. సల్మాన్ ఖాన్ ఈ సినిమా కోసం ఈ ఏడాది జులై లేదా ఆగస్టు నుంచి డేట్లు కేటాయించేందుకు ఓకే చెప్పాడు. ఇదే ఏడాది చివరి వరకు సినిమా షూటింగ్ పూర్తి చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారని, అదే నిజం అయితే 2027 ప్రథమార్థంలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు ఈ మధ్య కాలంలో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేక పోతున్న కారణంగా వర్కింగ్ డేస్ ను తగ్గించి, బడ్జెట్ తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే మైత్రి వారు ఈ సినిమాను స్పీడ్‌గా పూర్తి చేయించాలని భావిస్తున్నారు.

# అందమైన ఆషీకా రంగనాథ్ అంత బోల్డ్‌గానా?

దక్షిణాది హీరోయిన్లు అంటే బోల్డ్ పాత్రలకు అంత ఈజీగా కన్విన్స్ అవ్వరు. వీలైనంత వరకూ ఆ తరహా పాత్రలకు దూరంగా ఉండటానికే ప్రయత్నిస్తారు. దర్శకుడు తప్పదని పట్టుబడితే తప్ప అంగీకరించారు. అదీ పరిమితులకు లోబడే పని చేస్తామంటారు. అతిగా డిమాండ్ చేస్తే ప్రాజెక్ట్ ను వదులకోవడానికి వెనుకాడరు. ప్రత్యేకించి కన్నడ భామల్ని కన్విన్స్ చేయడం అంతకన్నా సులభం కాదు. కానీ ఓ నటి ఏరి కోరి మరి బోల్డ్ పాత్రను ఎంచుకుంది. పద్దతిగా చీర కట్టుకుని తెలుగు ఆడపడుచులా కనిపించే పాత్ర కావాలా? చిట్టిపొట్టి దుస్తుల్లో కుర్రాళ్లను కవ్వించే రోల్ కావాలా? అంటే చీర పాత్రలో ఏముంటుంది? రోటీనిటీ తప్ప కురచ దుస్తుల్లో అయితే వందశాతం న్యాయం చేస్తానంటూ ముందుకొచ్చిందో నటి.ఇంతకీ ఎవరా చిచ్చర పిడుగు అనుకుంటున్నారా? ఆమె ఎవరో కాదు బ్యూటీఫుల్ కన్నడ బ్యూటీ ఆషీకా రంగనాథ్. నాగార్జున హీరోగా నటించిన 'నా సామిరంగ'లో జోడీగా మెప్పించిన అమ్మడికి ఆ తర్వాత హిట్ పడని సంగతి తెలిసిందే. చేసిన సినిమాలేవి కలిసి రాలేదు. ఈ క్రమంలో మాస్ రాజా రవితేజ హీరోగా కిషోర్ తిరుమల తెరకెక్కించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' లో ఛాన్స్ అందుకుంది. ఇందులో ఇద్దరు హీరోయిన్లు ఉండగా? ఓ హీరోయిన్గా ఆషీకా రంగనాథ్ ఎంపికైంది. మరో హీరోయిన్ గా డింపుల్ హయతిని తీసుకున్నారు.ఈ కథ చెప్పడానికి వెళ్లినప్పుడు దర్శకుడు హీరో ప్రియురాలి పాత్ర బోల్డ్ గా ఉంటుంది? మరో పాత్ర అదే హీరోకు భార్యగా నటించాలి. రెండిటిలో ఏ పాత్ర తీసుకుంటారు? మీ ఇష్టంపైనే ఆధారపడి ఉందని ఛాన్స్ ఆషీకా చేతుల్లోనే పెట్టాడు. అందుకు ఆషీకా రంగన్నాద్ గత సినిమాల్లో చీర కట్టుకుని పద్దతిగా భార్యామణి పాత్రలు పోషించానని చెప్పి ఆ బోల్డ్ రోల్ లో నటిస్తానని ఓపెన్ గా చెప్పేసింది. సినిమాలో మానస శెట్టి అనే పాత్రలో కనిపించనుంది. స్పెయిన్ లో ఉన్న ఓ పెద్ద స్పిరిట్ కంపెనీ ఎండీ తను. స్ట్రాంగ్ బోల్డ్ గర్ల్ గా ఉంటుందా రోల్.ఈ తరం మోడ్రన్ గాళ్ల్ గా కనిపిస్తానంది. కెరీర్ లోనే ఇంత బోల్డ్ పాత్ర ఇప్పటి వరకూ పోషించలేదని తెలిపింది. ఈ సినిమా తన తర్వాత కొత్త ఇమేజ్ ఏర్పడుతుందని ఆషీకా ధీమా వ్యక్తం చేసింది. మరో అమ్మాయికి భర్తగా ఉన్న వ్యక్తి జీవితంలోకి తానెల్లిన తర్వాత జరిగిన పరిణామాలు ఏంటి? అన్నది ఓ పాయింట్ గా హైలైట్ అవుతుందని తెలిపింది. కిషోర్ తిరుమల క్లాసిక్ డైరెక్టర్ అయినా? సీన్ డిమాండ్ చేసిందంటే రాజీ పడే దర్శకుడు కాదు. బోల్డ్ సన్నివేశాన్ని రక్తికట్టించడంలోనూ అంతే సమర్దుడు. మరి కన్నడ బ్యూటీని ఏ రేంజ్ లో ఆవిష్కరిస్తున్నాడో చూడాలి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM